
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 28, జనవరి, 2023 16 పేజీలు

## వ్యవసాయాన్ని పండుగ చేసిన మహానుభావుడు కేసిఆర్



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 2లో..

### క్యాంపు రాజకీయం

# మున్సిపల్‌లో సలసల

- వైస్ చైర్మన్, ఫ్లోర్ లీడర్‌ను తప్పించేందుకు హైకమాండ్ ఓకే..?
- చైర్‌పర్సన్‌ను తప్పించాల్సిందేనని కౌన్సిలర్ల పట్టు..
- సీపీవో వద్ద నిలిచిన రూ.80 లక్షల నిధులు
- అభివృద్ధి గాలికొదిలి పదవుల బిజీలో కౌన్సిలర్లు
- అసహ్యించుకుంటున్న పట్టణ ప్రజలు







16 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ: ప్రస్తుతం జనగామ మునిసిపల్‌లో కౌన్సిలర్ల క్యాంపు రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. రాజకీయం మొత్తం అవిశ్వాసం చుట్టే తిరుగుతోంది. మునిసిపల్ కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోయి ప్రస్తుతమున్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, ఫ్లోర్ లీడర్‌ను కుర్చీ దింపేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో సదరు కౌన్సిల్ మెంబర్లు భువనగిరిలోని ఓ హోటల్ వేదికగా చర్చలు జరిపారు. గతంలో చైర్‌పర్సన్ పీఠం ఆశించి భంగపడిన నేత ఇదంతా చేస్తుండడంతో జనగామ రాజకీయం రసవత్తరంగా మారింది. ఇదంతా చూస్తున్న జనం కౌన్సిలర్ల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ఎన్నో సమస్యలు పేరుకుపోగా.. వాటి పరిష్కారంపై దృష్టి పెట్టకుండా పదవుల కోసం పాకులాడుతున్నారే విమర్శలు వినిపిస్తున్నాయి. అనేక సార్లు మునిసిపల్ సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు.

## ప్రణాళికతోనే అభివృద్ధి వేగవంతం



16లో..

జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ప్రణాళికతోనే అభివృద్ధి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్ని విభాగాలను గ్రామ స్థాయిలో వంద శాతం పురోగతి సాధించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అందులో పేదరికం లేని మెరుగైన జీవనోపాధి, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, స్వయం అభివృద్ధి ప్రణాళికలు, సామాజిక న్యాయం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## అమ్మపై అటవీ దౌర్జన్యం!



16లో..

- గుడిసెలు ధ్వంసం చేసిన అధికారులు
- 80 ఏళ్లుగా సారలమ్మ గుడికి పూజలు
- గుడిని కూలగొట్టడంతో స్థానికులు కన్నెర్ర
- గ్రామంలో ఎవరూ లేని సమయంలో దాడి

తాడ్వాయి, ప్రభాతవార్త : ఆదివాసీ గిరిజనులు పూజించే వనదేవత సారలమ్మ గుడిపై కన్నేసిన అటవీశాఖ అధికారులు దౌర్జన్యానికి పాల్పడిన ఘటన శుక్రవారం సాయంత్రం తాడ్వాయిలో చోటుచేసుకుంది. ఆదివాసీ గిరిజనులు ఉదయాన్నే కూలి పనులకు వెళ్లే సాయంత్రం ఐదు గంటలకు ఇండ్లకు వస్తుంటారు. ఇదే అదునుగా భావించిన ఫారెస్ట్ అధికారులు చాలా మంది గ్రామానికి సమీపంలో గల కాటాపురం వెళ్ళే రోడ్డుకు పక్కనే సారలమ్మ గుడి ఉంది. శుక్రవారం సాయంత్రం వెళ్లి గుడిని ధ్వంసం చేసి, పునాదులను మిషన్‌లతో కూలగొట్టారు.

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ

**చింతకాని, జనవరి 27, ప్రభాతవార్త ః**
ఖమ్మం ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యనందిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుక్రవారం పేర్కొన్నారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో రూ. 35లక్షలతో నిర్మించిన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు పంచటంతో పాటు విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. గ్రామంలో దాతలు పాఠశాలకు స్థలం అందజేయటంతో పాటు ప్రహరీగోడ నిర్మాణానికి పాఠశాలల్లో మౌళిక వసతులకు విరాలాలు ఇవ్వటం పాతర్లపాడు గ్రామానికి ఆదర్శనీయమని మంత్రి కొనియాడారు. విద్యార్థుల సౌకర్యార్థం పర్నీచర్ ఏర్పాటుకు గ్రామానికి చెందిన కొత్తపల్లి రొంగయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు రూ. 30వేలు చెక్కును మంత్రికి అందజేశారు. అనంతరం మంత్రి దళితబంధు యూనిట్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులు, కార్మికులు, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా చింతకాని మండలంలో 3,462 దళిత కుటుంబాలకు గాను 100శాతం



గ్రౌండింగ్ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ... పిల్లలను మంచిగా చదివించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దళితబంధు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ సైతం దళితబంధు పథకం గురించి తాను ప్రస్తావించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఇంగ్లీష్ మాధ్యమంలో వద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగితే మన ఊరు6 మనబడి కార్యక్రమం ద్వారా మౌళిక సదుపాయాలు సమకూరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి



సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, స్థానిక సంస్థల అదనపు కలెక్టరుకు స్నేహలత మొగిలి, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, ఎసీట్స కార్పొరేషన్ ఈడి ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా రవాణా శాఖాధికారి టి కిషన్‌రావు, పంచాయితీరాజ్, ఎస్ఇకెవికె శ్రీనివాస్‌రావు, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర్‌శర్మ, ఆర్అండ్‌బి బీఈ శ్యాంప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహాశీల్దార్ మంగిలాల్, జడ్పీటీసీ తిరుపతి కిషోర్, గ్రామ సర్పంచ్ పిచ్చయ్య, కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# చేతన మీసేవ భాగస్వామ్యం అభినందనీయం

## -భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**
సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా పట్టణంలోని చేతన మీసేవ వారు భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. ప్రతి ధరఖాస్తు మీ సేవా ద్వారా ఆన్‌లైన్‌లో చేసే పరిస్థితి నెలకొందని, చేతన మీసేవకు వచ్చే ధరఖాస్తుదారులకు తమ వంతుగా కులాలు, ఆదాయ, నివాస, ఆదాయ ధృవీకరణ, ఇతర ధరఖాస్తులపైన , ట్రాఫిక్ నిబంధనలు, రక్తదానం, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణపరిరక్షణ వంటి నియమాలు, కార్టూన్ బొమ్మలు, సూక్తులను చేతన మీసేవ నిర్వహకులు రంజిత్ నాయక్ రూపొందించారు. శుక్రవారం వీటిని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ చేతులమీదుగా భద్రాద్రి పోలీసు శాఖ బృహత్తర కార్యక్రమాల్లో మీ సేవా నిర్వహకులు తమ వంతు బాధ్యతను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని, మీ సేవకు వచ్చే ధరఖాస్తుదారులు ఈ నియమాలను పాటించడంతో పాటు కుటుంబసభ్యులు, స్నేహితులు, తమ బంధువులు పాటించేలా చేయడం, రోడ్డు ప్రమాదాలు నివారించడం, రక్తదానం చేయడం, ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడవచ్చునని ఏఎస్పీరోహిత్ రాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి మీసే నిర్వహకులు చెరుకూరి మల్లికార్జునరావు, చేతన మీ సేవ నిర్వహకులు రంజిత్‌నాయక్ భూక్యా, మహేష్, శీలం రామ్మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.



# ముస్సిపాలిటీ అభివృద్ధికి రూ.115 కోట్లు

## ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

**కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీకి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.115 కోట్లను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇది ఒక కొత్త చరిత్ర అని, డీఎంఎఫ్‌టీ కింద రూ.75 కోట్లు, సీఎం స్పెసల్ ఫండ్ కింద రూ.40 కోట్లను మంజూరు చేశారన్నారు. ఈ రూ.115 కోట్లతో కొత్తగూడెం పట్టణాన్ని కనీవినీ ఎరుగని రీతిలో సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. దశల వారీగా పనులు జరుగుతాయని, కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తామని, పట్టణ రూపురేఖలను పూర్తిగా మారుస్తామన్నారు. త్వరలోనే టెండర్లు పెట్టి పనులను ప్రారంభిస్తామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు అమర్చిన మందు పాతరను నిర్వీర్యం చేసిన పోలీసులు

## -మావోయిస్టుల వికృత చర్యల వలన ప్రాణభయంతో బతుకుతున్న ఆదివాసీలు

**చర్ల, ప్రభాతవార్త :**
తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని కొండవాయి గ్రామసమీపంలోని అడవిలో చర్ల పోలీసులు బీడీ టీం సిబ్బంది, సీఆర్‌పీఎష్ 141 బెటాలియన్ సిబ్బందికలిసి, పోలీసులే లక్ష్యంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రెషర్‌మైన్‌ను గుర్తించి నిర్వీర్యం చేశారు. నిషేధిన సీపీఐ మావోయిస్టు పార్టీ వారు అడవులలో ప్రెషర్ మైన్‌లను అమర్చుతూ నిత్యం అడవులలో పశువులను, మేకలను మేపుకునే ఆదివాసీ ప్రజల ప్రాణాలతో వారి పశువుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ వారి చర్యలు తునికాకు సేకరణకు వెళ్లబోవు ఆదివాసీల ఆదాయానికి అడ్డుగా మారాయని చర్ల ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు అన్నారు. అలాగే వారి ప్రాణాలకు రక్షణ లేకుండా చేస్తున్నాయని, గత సంవత్సర కాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యులు పోలీసులనులక్ష్యంగా చేసుకుని ఆదివాసీ ప్రజలు తిరిగే రోడ్ల ప్రక్కనే, ఆదివాసీల పోడు భూములకు, గ్రామాలకు సమీపాన మరియు ఆదివాసీ ప్రజల పశువులు మేతలకు వెళ్ళే గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ప్రెషర్ బాంబులను అమర్చడం వలన అవి ప్రమాదవశాత్తు పేలి చర్లకు చెందిన ఒక వ్యక్తి, రెండు ఆవులు తీవ్రంగా గాయపడ్డాయని, మరొక మూడు ఆవులు మరణించడం జరిగిందని, వరుసగా సంఘటనల నేపథ్యంలో అడవుల్లోకివెళ్ళేందుకు పోడు



భూముల్లో వ్యవసాయం చేసేందుకు, పశువులను అడవులలో మేపేందుకు ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారని, మావోయిస్టు పార్టీ సభ్యులు అమర్చే ప్రెషర్‌బాంబుల వలన అనేకమంది ఆదివాసీల సంక్షేమాన్ని విస్మరించి ఆదివాసీల ప్రాణాలతో మరియు వారి పశువుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యుల వికృత చేష్టలు, అనాలోచిత, పైశాచిక చర్యల పట్ల, ప్రాణభయంతో, ఆదివాసీ ప్రజల నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యులను ప్రశ్నిస్తేఆదివాసీలను మరియు వారి పశువులను అడవుల్లో తిరగకుండా ఆంక్షలు విధిస్తున్నారని మండిపడ్డారు.

ఆదివాసీల అటవీ భూముల్లో, పోడు వ్యవసాయ భూముల్లో, అటవీ మార్గాన అనాలోచితంగా, మూర్ఖంగా ప్రెషర్ బాంబులను, మందుపాతరలను అమర్చి ఆదివాసీల ప్రజల, వారి పశువుల ప్రాణాలకు హానీ తలపెడుతున్న అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యుల అనాలోచిత చర్యలను ఖండించాల్సిందిగా, వారిని గ్రామాల నుండి, అడవుల నుండి తరిమివేయాల్సిందిగా ఆదివాసీ సంఘాల వారికి, జంతు పరిరక్షణ సంఘాల వారికి, ఆదివాసీ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రాం ప్రారంభించిన ఐటీడీఏ ఏపీఓ డేవిడ్‌రాజ్

**భద్రాచలం ప్రభాతవార్త:**





బాలికలను చైతన్య వంతులను గావించి వారి సర్వతో ముఖాభివృద్ధి కోసం రూపకల్పన చేసిన వాయిస్ ఫర్ గర్ల్స్ ప్రోగ్రామును భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఐఏఎస్ వారి ఆదేశానుసారం శుక్రవారం భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో భద్రాచలం ఐటిడిఏ ఏపీఓ జనరల్, ఆర్‌సిఓ డేవిడ్‌రాజ్ లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక శిక్షకులు ఈ ప్రోగ్రాంలో బాలికలకు అనేక అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నారు. 7,8,9 తరగతులు చదువుతున్న బాలికలకు ఈ ప్రోగ్రాం 10 రోజులపాటు సాగనుంది. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీవో జనరల్, ఆర్‌సిఓ డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ.. బాలికలకు ఈ ప్రోగ్రాం ఎంతగానో ఉపకరిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో బాలికలు రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, పాఠశాల టీచర్స్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న నలుగురు నిందితులు అరెస్ట్

**వరంగల్ ఏసిపి కలకోట గిరికుమార్**



వరంగల్ క్రైం ప్రభాతవార్త జనవరి 27: వరంగల్ మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చిత్తుకాగితాల సేకరణ ముసుగులో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు మహిళల తో పాటు మరో వ్యక్తిని మట్వాడ, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ నఅరెస్టుకు సంబంధించి వివరాలు శక్రవారం మంట్వాడాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్ల డిస్తూ నిందితుల్లో ముగ్గురు మహిళలు దగ్గరి బంధువులు అవుతారని వీరు చిత్తు కాగితాలు పాత ఇనుప సామాను వ్యాపారం కొన సాగిస్తూ జీవనం కొనసా గిస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం మట్వాడలోని ఇండస్ట్రీయల్ ఎస్టేట్లో ఓ కంపెని వర్క్షాపులో పడి ఉన్న జనరేటర్, రేడియేటర్లు చోరీ చేసి తప్పిచ్చుకున్నారు. ఇదే క్రమలో ఈ నెల 13న అదే ప్రాంతంలో తెల్లవారు జామున ఈ ముగ్గురు మహిళలతో పాటు ఓ ఆటో డ్రైవర్ను కూడా చోరీలో భాగస్వామిని చేసుకుని ఖరీదైన జనరేటర్ రేడియేటర్లను అపహ రించారు. ఈ చోరీకి సంబందించిని కంపెని యజమాన్యం ఇచ్చిని పిర్యాదు మేరకు మట్వాడ, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా పోలీసు లకు అందుబాటులో ఉన్న టెక్నా లజీని ఉపయోగించి నిందు తుల కదలికలను గమనించి నలుగురు నిందుతులతో పాటు చోరీకి పాల్పడి కూడబెట్టుకున్న సొమ్మును స్వాధీ నం చేసుకున్నారు. నింది తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ అండ్ ఆపరేషన్ అదనపు డిసిపి కె.పుష్పారెడ్డి, సిసిఎస్ క్రైమ్స్ వరంగల్ ఏసిపి డేవిడ్ రాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్ కుమార్, శ్రీనివాసరావు, మాట్వాడ ఇన్స్పెక్టర్ సిహెచ్ రమే శ్, ఎస్సైలు యాదగిరి, శంకర్ నాయ క్, శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను ఢీకొన్న లారీ

**- ఐదుగురికి తీవ్రగాయాలు.. స్వల్పగాయాలతో మరికొందరు**

**- సమాచారం ఇచ్చినా సమయానికి రాని అంబులెన్స్**



లింగాలఘణపురం, జనవరి27 ప్రభాతవార్త : రోజువారి కూలీ పనులు చేసుకుంటు జీవించే వారు కూలీ పనుల నిమిత్తం జనగామకు వచ్చి తిరిగి స్వస్థలానికి చేరుకుంటుండగా విధివక్రించి లారీ రూపంలో వారు ప్రయాణిస్తున్న ఆటోను ఢీకొనడం తో అందులో ప్రయాణిస్తున్న వారిలో ఐదుగురికి తీవ్రగాయాలు అయిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... జనగామ జిల్లాకేంద్రంలోని పాల కుర్తి మండలం మాదారం గ్రామా నికిచెందిన కొంతమంది, అలాగే లింగాలఘణపురం మండలం కుంద ారంకు చెందిన కొందరు జన గామంలో కూలీ పనులు ముగించుకుని తిరిగి స్వస్థలానికి ఆటోలో వెళ్లతుండగా లింగాలఘణ పురం మండలంలోని నెల్లుట్ల బ్రిడ్జి పైన టీఎస్ 29 టీఏ 0380 నంబరు గల లారీ ఆటోను ఒక్కసారిగా ఢీకొంది. ఈసంఘటితో ఆటో పల్టీలు కొట్టుకుంటు రోడు పక్కన పడిపోవడంతో అందులో 15మంది వయాణ స్తుండగా మాదారంకు చెందిన కొందరు, కుందారం గ్రామానిక చెందిన మరికొందరు గాయాలపాలు కాగా, వీరిలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, వారిని ఆస్పత్రికి తరలించ ందుకు గాను అంబులెన్స్ కు సమాచారం ఇచ్చినా కూడా సమయానికి రాకపోవడంతో స్థానికంగా ఉన్న ప్రయాణీకులు వారి కార్లలో తీవ్రంగా గాయపడిన క్షతగ్రాతులను జిల్లా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. ఈసంఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

## పోస్టల్ ఖాతాలో భారీగా పెరిగిన వడ్డీరేట్లు

కొడకండ్ల, జనవరి27 ప్రభాతవార్త : మండలంలోని ప్రజలు తపాల శాఖలోని అన్నిపోస్టల్ పథకాలకు వడ్డీరేట్లు భారీగా పెరిగాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లావురి సైదా, ఇన్స్పెక్టర్ పోస్ట్స్ తెలిపారు. భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకుని పొదుపు పథకాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం ప్రతీ మూడునెలలకొసారి పోస్టాఫీసు వడ్డీరేట్లు సవరిస్తూ ఉంటుందని, ఇందులో భాగంగా జనవరి 1, 2023 నుంచి పోస్టాఫీస్ వడ్డీరేట్లు భారీగా పెంచిందని, వాటికి సంబంధించిన వివిధ స్కీములు వడ్డీరేట్ల వివరాలను వెల్లడించారు. సేవింగ్స్ అకౌంట్ 4.0శాతం, రికరింగ్ డిపాజిట్ అకౌంట్ 5.8శాతం, టైం డిపాజిట్ అకౌంట్ సంవత్సరానికి 6.6శాతం, రెండుసంవత్సరాలకు 6.8శాతం, 3వ సంవత్సరానికి 6.9శాతం, 5సంవత్సరానికి 7.శాతం, మంత్లీ ఇన్కమ్ స్కీం అకౌంట్లో 7.1శాతం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్కు 7.0శాతం, కిసాన్ వికాస్ ఖాతాకు 7.2శాతం, సీనియర్ సిటిజన్ అకౌంటనకు 8.0శాతం, సుకన్య సమృద్ధి అకౌంట్కు 7.6శాతం, పీపీఎఫ్ అకౌంట్కు 7.1శాతం వడ్డీ లభిస్తుందన్నారు. గ్రామీణ తపాల జీవిత భీమా తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ లభిస్తుంది. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## గుండె పోటుతో యువకుడు మృతి



నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండల కేంద్రంలో గుండె పోటుతో కామిడ్రి కృష్ణ 25 సంవత్సరాల యువకుడు మృతిచెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం కొంత కాలంగా అతను వెన్నునొప్పితో బాధపడుతుండగా చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్ళగా శుక్రవారం మధాహ్నం తర్వాత గుండె పోటుతో మరణించాడు. యువకుడి మృతి పట్ల గ్రామంలో పలువురు సంతాపం తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**- నగదు పట్టివేత**

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి దాడులు నిర్వహించారు. గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి రూపాయలు 8300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఎస్ఐ అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## అంతరాష్ట్ర దొంగ అరెస్టు

**- మొత్తం విలువ రూ.1,00,100-/**

**వివరాలు వెల్లడించిన డిఎస్పీ రఘు**



మరిపెడ, జనవరి 27, ప్రభాతవార్త: గత ఏడు సంవత్సరాలుగా జల్సాలకు, చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే దురాలోచనలతో దొంగతనాలు చేస్తున్న అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసినట్లు తొర్రూరు డిఎస్పీ రఘు తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీసు స్టేషన్లో సిఐ సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు దొంగకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు మరిపెడ ఎస్సై పవన్ తన సిబ్బందితో శుక్రవారం తెల్లవారుజామున కార్గిల్ స్థూపం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక పల్సర్ ద్విచక్ర వాహనంపై వ్యక్తి అనుమానాస్పదంగా కన్పించడంతో అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్లోని సత్యసాయి జిల్లా, కదిరి పట్టణం, గజ్జిరెడ్డిపల్లి కాలనీకి చెందిన పాలసాని శివకుమార్ అనే దొంగ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలలో దొంగతనాలు చేసేవాడని తెలిపారు. మరిపెడ బంగ్లాలోని కొన్ని షాపులలో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. దొంగ నుండి ఒక పల్సర్ బైకు, 5 ఐటెల్ కంపెనీ కీ ప్యాడ్ ఫోన్స్, ఒక వివో ఫోన్, 3 బోట్ కంపెనీ ఇయర్ బడ్స్, 3 ఫైర్ బోల్టు స్మార్ట్ గడియారాలు, రూ. 6,100/- నగదును స్వాధీనపర్చుకొని దొంగను రిమాండుకు తరలించనున్నట్లు డిఎస్పీ రఘు తెలిపారు. చాకచక్యంగా అంతరాష్ట్ర దొంగను పట్టుకున్న సిఐ సాగర్, ఎస్సైలు పవన్, సంతోష, రూన్సీ, పోలీస్ సిబ్బందిని డిఎస్పీ రఘు అభినందించారు.

## హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

**-రూ.15,116 అందజేసిన చీమల శ్రీనివాస్ దంపతులు**



కాటారం, జనవరి 27, ప్రభాతవార్త కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి గారెపల్లి గ్రామానికి చెందిన చీమల స్వప్న-శ్రీనివాస్ దంపతులు రూ.15,116లు అందజేసినట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్ దంపతులను కమిటీ బాధ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కొట్టె శ్రీహరి, కొట్టె శంకరయ్య, కొట్టె జనార్ధన్, చీమల రాజు, చీమల రాజయ్య, చేకుర్తి జల్లయ్య, జక్కు మొగిలి, పసుల రాంచంద్రం, అబ్బునవేని ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ఆకస్మిక తనిఖీ

మహముత్తారం, జనవరి 27, ప్రభాతవార్త మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని వేగవంతం చేసి మండలంలో వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు మెడికల్ ఆఫీసర్, క్యాంప్ డాక్టర్లు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# జానెడు జాగ కోసం... గుడిసెవాసుల ఆరాటం!

**ఆదుకోని అధికారం... అణిచి వేసే న్యాయం?**


పరకాల- ప్రభాతవార్త
నీడలేని నిరాశ్రయులు జానెడు జాగ కోసం ఆరాట పడుతున్నారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నీడ కల్పించాలని వేడుకుంటున్నారు. నెలాళ్లుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి కనీసం గూడు కట్టుకునేంత జాగ ఇవ్వాలని ఆందోళన చేస్తున్న ఉదాంతమిది. పరకాల, నాగారం గ్రామాల మధ్య ఉన్న కొత్త కుంటను చదును చేయడం జరిగింది. దీంతో నిరాశ్రయులు సుమారు 350 కుటుంబాలకు చెందిన వారు గుడిసెలు వేసుకొని ఆక్రమించారు. తొలుత గుడిసెలు వేసుకున్నప్పుడే రెవిన్యూ పోలీసులు, కలిసి గుడిసెలను తొలగించారు. ఆ సమయంలో కొద్దిపాటి గుడిసెలే ఉన్నాయి. అయితే గుడిసె వాసులకు అండగా తాము ఉంటామని సిపిఐ పార్టీ ముందుకు వచ్చింది. దాంతో గుడిసె వాసులు వివిధ రకాలుగా ఆందోళన చేసి ఉద్యమాన్ని రూపొందించారు. పలు రకాల నిరసనలు వ్యక్తం చేశారు. ధర్నాలు చేపట్టారు. అలాగే పలుమార్లు అధికారులకు వివిధ రకాలుగా వినతిపత్రాలు సమర్పించి తమ నిరసన తెలిపారు. అయినా నిరాశ్రయులైన ఆ గుడిసె వాసులకు అధికారం ఆదుకోక పోగా అనిచివేతకు పూనుకుందని గుడిసె వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదం ఉన్నప్పటికీ పండుగలకు బట్టలు పంపిణీ చేయడం, నిరుపేద వర్గాలకు రేషన్ బియ్యం అందిస్తున్నారు. అయినా మూడో అంశమైన గూడు (మకాన్)పై అధికారం నిర్లక్ష్యంగా వ్యవమరిస్తుందని బాధితులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కూలి నాలి చేసే బడుగు బలహీన వర్గాల వారు జానెడు జాగ గుడిసెలు వేసుకొని న్యాయం చేయమంటే అణగ దొక్కాలలనీ చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొలుత కొద్ది మంది మాత్రమే గుడిసెలు వేసుకోక ప్రస్తుతం అది 350 మంది కుటుంబాల వరకు గుడిసెల ప్రక్రియ పెరిపోయింది. అయితే అన్ని కుటుంబాలు కొత్త కుంటను ఆక్రమించుకోవడంతో అదనపు బలగాలను మొహరింప చేసి వాటిని తొలగించాలని యోచిస్తున్నారని గుడిసె వాసులు ప్రత్యామ్నాయన్ని అన్వేశిస్తున్నారు. జానెడు జాగ కోసం ఆశపడుతుంటే అణిచి వేయాలని చూడడం ఎంత వరకు సమంజసం అంటున్నారు. పరకాలలో ఒక్కరికైనా రెండు పడకల ఇల్లు కట్టించగలిగారా అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులారా కొద్దిగా ఆలోచించండి అని అంటున్నారు.



పరకాల వార్త

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

రాయపర్తి, జనవరి 27, ప్రభాతవార్త



మండలంలోని బాలాజీతండా గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణ్‌నాయక్ కుమారుడు క్రాంతినాయక్, మమతల వివాహ వేడుకల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మునావత్ నరసింహనాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఈ మోరీలక మోక్షమెప్పుడు ?

**-శిథిలమైన డ్రైనేజీలు -పూడుకుపోయిన మురికి కాల్వలు**

పరకాల- ప్రభాతవార్త:
ఏ వీధి చూసినా ఏమున్నది గర్వ కారణం... అంతా అపరిశుభ్రత పరాయ ఎత్వం... అన్న చందంగా పరకాల పురపాలకంలో 22 కౌన్సిలర్ల వార్డుల పరిధిలోని డ్రైనేజీల దుస్థితి ఇది. శిథిలమైన సైడు కాల్వలు, పూడుకుపోయిన మురికికాల్వలు దర్శనమిస్తాయి. కొన్ని కాల్వలు బురదపేరుకుపోయి ముసుకుపోగా, మరికొన్ని సైడు కాల్వలను పూడ్చేసి మూసివేసిన రహదారులు, అడ్డాలుగా మార్చుకున్నారు. కంపు కొట్టే ఆ డ్రైనేజీ నడుమ జనవాసం ఉన్న ప్రజలు దుర్గంధాన్ని భరిస్తూ జీవనం గడుపుతున్నారు. చాలా ప్రాంతాలలో డ్రైనేజీ అనే వ్యవస్థే సందేహం లేదు. కొన్ని కాలనీలలో రహదారులు ఉన్న ఆ ప్రాంతంలో మొరం పోయడం గానీ, డ్రైనేజీ నిర్మించాలనే చిత్తశుద్ది కూడా లేదనే విమర్శలున్నాయి. కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీలు ఉండగా డైరెక్ట్ ల్యాట్రీన్‌లు నాలాల్లో మలవిసర్జన పాలవుతున్నాయి. ఆ రహదారుల వెంట నడిస్తే వాంతులు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. పలు లోతట్టు ప్రాంతాలలో మురికి కూపాలు దుర్గంధాన్ని వ్యాపించేస్తూ వ్యాధులను విస్తరింపజేస్తున్నాయి. ఆ ప్రాంతంలో డ్రైనేజీలు రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించినా అభివృద్ధి పనులు శూన్యం... తమ ప్రాంత సమస్యలను పురపాలక వర్గానికి వివరిస్తే... అమ్మో అంతలోతా అంటూ కొట్టిపారేస్తున్నారు. అందుకు కావాల్సిన నిధులు వారి స్వంతంగా పెట్టినట్లు అని ఆయా ప్రాంత వాసులు అంటున్నారు. ఇప్పటికైనా లోతట్టు ప్రాంతాలలో రహదారులు, డ్రైనేజీలను నిర్మించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. కాగా పురపాలక వర్గం ఆయా ప్రాంతాల సమస్యలపై దృష్టి సారించి తమ చిత్తశుద్దిని చాటుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.





## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపర్తి, జనవరి 27, ప్రభాతవార్త
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ బషీరుద్దీన్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మృతదేహానికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు జిల్లా నాయకులు, ఇల్లందుల భగవాన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని రాజు, అన్నమనేని అనిల్‌రావు, వతంగి యాకయ్య, గుండా వెంకన్న, గిరగాని వేణు, గుంటుక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



పరకాల, జనవరి 27, ప్రభాతవార్త
పరకాల పట్టణ ఐదవ వార్డు బిఆర్ఎస్ కార్యకర్త బొచ్చు ఆటో భద్రయ్య కుమారుడు భరత్ గురువారం అనారోగ్యంతో మృతిచెందగా, శుక్రవారం ఉదయం స్థానిక శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పక్షాన భరత్ ప్రార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి వారిని ఓదార్చారు. మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు గొర్రె స్రవంతి, రాజు, శనిగరపు రజినీ నవీన్, ఏకు రోజు, నాయకులు నక్క చిరంజీవి, బండి శ్రీధర్, ఏకు రమేష్, బట్టు రవి, మేకల దేవయ్య, డీలర్ శ్రీనివాస్, బిచ్చు జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని వీక్షించిన విద్యార్థులు

రాయపర్తి, జనవరి 27, ప్రభాతవార్త
మండలంలోని ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు గల జ్యోతిరావుఫూలే సాంఘీక సంక్షేమ హాస్టల్, ఇల్లంద గ్రామంలోని కస్తూర్బా గర్ల్స్ హాస్టల్‌లో వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి పరీక్షపై చర్చ కార్యక్రమాన్ని పాఠశాలలో 8, 9, 10వ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు టీవీ ద్వారా చూపించారు. పరీక్ష పే చర్చ ముఖ్య ఉద్దేశంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఒక గంట పైగా ప్రసంగించారు. పరీక్షా సమయంలో ఒత్తిడిని ఎలా జయించాలి పరీక్షల్లో విజయం సాధించేందుకు ప్రతి విద్యార్థి తన సమయం విలువను తెలుసుకోవాలి, ఎవరి టైం మేనేజ్మెంట్ వారికే ఒక పాఠంల ఉండాలి అని చెప్పారు. ఏ సమయంలో ఏం చెయ్యాలో వాటి గురించి వివరించారు. ప్రతి ఒక్క క్షణం ఎంత విలువైందో వివరించారు. అదేవిధంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ వారిని ఉత్సాహపరిచే విధంగా ప్రధానమంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు చీటూరి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సిద్దం నరేష్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు గోదాసి చిన్న, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కుందూరు మహేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు కొండేటి సత్యం, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఐత రవికుమార్, పట్టణ ఉపాధ్యక్షులు వెలమకంటి గిరిప్రసాద్, సీనియర్ నాయకులు బోయినపల్లి దేవేందర్‌రావు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి బాబు, సీనియర్ నాయకులు సోమేశ్వర్‌రావు, పట్టణ సోషల్ మీడియా ఇంచార్జి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.






# వెలుగు నింపుతున్న కంటి పరీక్షలు

**-ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్ భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రతి వ్యక్తి కంటి సమస్యలతో బాధపడుతున్నటువంటి వృద్దులు పిల్లలు పెద్దలు జర్నలిస్టుల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ యజ్ఞంలా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆధునాతన పరికరాలతో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప సంకల్పమని ఆయన తెలిపారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అదత్వ నిర్మూలన కోసం ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తెలిపారు. ఈ క్రమంలో వరంగల్ మన్మకొండ జిల్లాల్లో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు కంటి వెలుగులో భాగస్వాములై ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. విధుల్లో భాగంగా జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ సూచించారు. మొదటి రోజు 147 మందికి కంటి పరీక్షలు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ లో కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు పాల్గొన్నారు. వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్య క్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, డిప్యూటి డీఎంహెచ్‌వో మదన్‌మోహన్, ఐఅండ్‌పిఆర్‌ఏడి లక్ష్మణ్‌కుమార్, కార్పొరేటర్ కోమల కిషన్, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్లె అమర్, టియూడబ్ల్యుజే జిల్లా కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర నాయకులు గడ్డం కేశవమూర్తి,



పి.కొండల్‌రావు, టీఏజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నూటెంకి ప్రభాకర్, గాడిపెల్లి మధు, వల్లాల వెంకటనారాయణ, పిన్నా శివకుమార్, డబ్ల్యుజెఎఫ్ నాయకులు బి.దయాసాగర్, టియుడబ్ల్యుజేహెచ్ 143 హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎం.సుధాకర్, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు జి.శ్యాంకుమార్, కొండపల్లి దుర్గాప్రసాద్, బుడిగ శ్రీను, అల్లం రాజేష్‌వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు నరేందర్, సంపెట సుధాకర్, పాడిశెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్‌చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27

ప్రభాతవార్త :

హన్మకొండ కేయూ రెండవ గేట్ ఎదురుగా కేయూ బీసీ విద్యార్థి సంఘం ఇన్‌చార్జి ఆరేగంటి నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రానికి తొలిపౌరురాలు, రాష్ట్ర గవర్నర్ తమిళసై పైన బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనుకకు తీసుకోని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవినుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందన్నారు. ఒక బీసీ మహిళ అయిన గవర్నర్‌పై అగ్రవర్ణ అహంకారంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయకుంటే రాబోయే



రోజుల్లో బీసీలంతా బీఆర్ఎస్‌పార్టీకి తగిన బుద్ధిచెప్పుతారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థిసంఘం, బీసీ సంక్షేమసంఘం నాయకులు రాసూరి రాజేష్; తాళ్లపల్లి రమేష్, పంజల మధు, అనిల్, రాజు, సురేష్, శ్రీధర్, నవీన్, ఎరుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27

ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదని ఎబీవీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ అన్నారు. శుక్రవారం నయీమ్‌నగర్ సెంటర్‌లో రహదారిపై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి నిరుద్యోగులకు రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తాననిచెప్పి మోడీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. దేవంలో ఉన్న




పెద్దపెద్ద ప్రభుత్వ రంగసంస్థలను ఆదానీ అంబానీలకు కట్టబెట్టారన్నారు. అలాగే విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడా కూడా అమలు కాలేదన్నారు. పెండింగ్‌లో దాదాపు తెలంగాణ రాష్ట్రంలో మూడువేల కోట్ల దాకా స్కాలర్‌షిప్స్, ఫీజురియింబర్స్ మెంట్ ఉన్నాయన్నారు. రాష్ట్రంలో గురుకులాలకు సొంత భవనాలు లేవని, విద్యార్థులు అద్దెభవనాల్లో ఉంటు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనానరు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫల మయ్యాయన్నారు. ముందు జరుగబోయే పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగ సమస్యను పరిష్కరించాలన్నారు. లేదంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిరుద్యోగులు, విద్యార్థుల చేతిలో ఓటమి తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థిసంఘాల నాయకులు, మచ్చ పవన్, కళ్యాణ్, ప్రశాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే అన్నివర్గాలకు న్యాయం

శాయంపేట, జనవరి 27 ప్రభాతవార్త :

రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని యూత్‌కాంగ్రెస్ మండల నాయకులు మారపల్లి కట్టయ్య(క్రాంతి) అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు ప్రాణత్యాగాలు చేసుకుంటుటే చలించిపోయిన కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రంకోసం కృష చేయడం ద్వారా తెలంగాణ ఏర్పడితే సీఎం కేసీఆర్ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబి స్తారని, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం చూస్తాడని, కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి రావడం ఖాయమన్నారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాసమస్యల కోసం కాంగ్రెస్‌పార్టీ నిరంతరం అండగా ఉంటుందన్నారు. 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరుకృషి వంచన లేకుండా కృషిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు రైతులు అన్నివర్గాల ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు.

# సీనియర్ నటి జమున మృతిపట్ల మంత్రి ఎర్రబెల్లి సంతాపం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



సత్య భామగా అందరి హృదయాల్లో పదిలమైన సీనియర్ నటీమణి,రాజకీయ నాయకురాలు శ్రీమతి జమున (86) మృతిపట్ల రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంతాపం తెలిపారు. తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో దాదాపుగా 150కి పైగా సినిమాల్లో నటించి తనదైన ముద్ర వేసుకుని సినీ అభిమానులను మెప్పించిన నటిగా ఆమె తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. 1989లో రాజమండ్రి నుంచి కాంగ్రెస్ ఎంపీగా పనిచేసి విలక్షణమైన వ్యక్తిగా, రాజకీయ నేతగా ప్రజాభిమానం పొందారన్నారు. సీనియర్ నటులు వరుసగా చనిపోతుండడం సినీ పరిశ్రమకు తీరని లోటుగా అభివర్ణించారు. స్వర్గీయ శ్రీమతి జమున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థించారు.

# విద్యుత్ వినియోగదారులపై అపారమైన భారం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



తెలంగాణ ప్రభుత్వ విద్యుత్ వినియోగదారులపై అపారమైన భారాన్ని మోపుతున్నది. విద్యుత్ రంగాన్ని వయోవృద్ధులైన రిటైర్ అధికారులకు అప్పగించి అస్తవ్యస్తం చేసి 30 వేల కోట్ల ఛార్జీల మోత పెంచుతూ 6000 కోట్ల రూపాయలు అదనంగా వసూలు చేసినారు. విద్యుత్ రంగా నిర్వహణ లోపాల వల్ల ఏర్పడిన 30 వేల కోట్ల రూపాయలను వినియోగదారుల పైన ఏ సి డి ఛార్జిల పేరుతో అపారమైన భారాలను వేసి వసూలు చేసే ఎత్తడలు వేస్తున్నారు. వచ్చేనెల 22వ తేదీ వరంగల్లో విద్యుత్తు వినియోగదారులతో జరప తలపెట్టిన సదస్సులో వినియోగదారులు ఎక్కువ మొత్తంలో హాజరై ఈ ఛార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని కోరడానికి పెద్ద మొత్తంలో వినియోగదారులు హాజరుకావాలని తెలంగాణ ఉద్యమ ప్రజా సంఘాల జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కూరపాటి వెంకట్ నారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సదస్సులో పాల్గొనకుండా నిర్లక్ష్యం చేస్తే అక్రమ భారాలు వేసి పేద మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుంది కాబట్టి అడ్వకేట్లు వివిధ సంఘాల నేతలు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరుతున్నారు.

# ఈపీఎఫ్ కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ఉద్యోగ కార్మిక భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్, వరంగల్లో రీజినల్ కమీషనర్, ప్రణీత్ జోషి ఆధ్వర్యంలో హన్మకొండలోని ఎస్సార్ నేషనల్ స్కూల్‌లో శుక్రవారం ఈపిఎఫ్, జిల్లా అవగాహన కార్యక్రమం, నిధి ఆప్కే నికట్ కార్యక్రమం నిర్వహించారు. ఈపిఎఫ్ వరంగల్ నోడల్ అధికారి నాగులు, ఈవో ప్రశాంత్ మాట్లాడుతూ ఈపీఎఫ్ కార్మికులకు సంబంధించిన అనేక ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా పిఎఫ్ సంబంధిత ఖాతాలలో ఏ విధంగా జమ చేయాలని కార్మికులకు అనేకమైన సమస్యల పరిష్కారం కోసం సూచనలు సలహాలు కూడా వివరించారు. ఈ కార్యక్రమం ప్రతి నెల 27వ తేదిన ఉంటుందని వారు పిఎఫ్ ఖాతారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎఫ్ ప్రశాంత్, జి.కిషోర్, సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, అనేక ట్రేడ్ యూనియన్ వారు సంస్థల యాజమాన్యం కార్మికులు పాల్గొన్నారు.

# ఆదివాసిలను అడవి నుండి వెళ్లగొట్టే ప్రభుత్వాల కుట్రలను తిప్పికొట్టండి

నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త

ఆదివాసిలను అడవి నుండి వెళ్లగొట్టే ప్రభుత్వాల కుట్రలను తిప్పికొట్టండి.పోడు భూమి సమస్యలపై దశల వారి పోరాటాలకు సిద్ధంకాండి అని ఎ.ఐ.పి.కె.ఎస్.వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి అన్నారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదివాసీలను అగవి నుండి వెళ్లగొట్టి,ఏజెన్సీ ప్రాంతంలోని ఖనిజ సంపదను అంబానీ,ఆదాని లాంటి బడా కార్పొరేట్,పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు కుట్రపూరితంగా తీసుకువచ్చిన అటవీ సంరక్షణ చట్టం 2022ను తక్షణమే రద్దు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు.శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో సి.పి.ఐ(ఎం.ఎల్) ప్రజా ప్రంథా మరియు ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎ.ఐ.పి.కె.ఎస్.జిల్లా అధ్యక్షులు కొడెం సారంగం అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి,రాష్ట్రంలో



బి.ఆర్.ఎస్ ప్రభుత్వాలు ఏజెన్సీలోని ఆదివాసీ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను,కార్పొరేట్ పెట్టుబడిదారులతో కుమ్మకై కాలరాసే కుట్రలను పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్పొరేట్,పెట్టుబడిదారుల చేతిలో కీలుబొమ్మగా మారి ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్‌పరం చేస్తూ దేశద్రోహానికి పాల్పడుతుదని అన్నారు.ప్రస్తుతం అటవీ సంరక్షణ పేరిట చట్టం తీసుకువచ్చి అడవిని కూడా పెట్టుబడి దారి వర్గాలకు కట్టబెట్టాలని చూడడం చాలా దుర్మార్గమని అన్నారు.రాష్ట్రంలో గత మూడు, నాలుగు దశాబ్దాలుగా పోడు భూములు సాగు చేసుకుని జీవిస్తున్న ఏజెన్సీ ఆదివాసి ప్రజలు పోడు భూముల సమస్యను పరిష్కరించకుండా,2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా సర్వేల పేరిట బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కాలయపన చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివాసీ అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 6,7 తేదీలలో ఎమ్మార్వో ఆఫీస్‌ల ముందు,ఫిబ్రవరి 13న ఐటీడీఏ ఆఫీసుల ముందు,ఫిబ్రవరి 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నాలు నిర్వహించాలని,ఈ కార్యక్రమాల అమలుకు రైతు కూలీ సంఘం కార్యకర్తలు, ఏజెన్సీ ఆదివాసీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాప్రంథా నర్సంపేట డివిజన్ నాయకులు అద్దూరి రాజు, కందిక రమేష్, దార లింగన్న, బానోతు లాలు, మనోహర చారి, పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్, రాజేందర్, రాకేష్, రంజిత్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు నిరుపేదలకు వరం



దుగ్గొండి, జనవరి 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు నిరుపేదలకు వరం లాంటిదని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకట రమణ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేశవపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డాక్టర్ ఓపి రిజిస్టర్‌ను కంప్యూటర్ నమోదును పరిశీలించారు. రోజు ఎంత మంది వస్తున్నారు. ఎంత మందికి కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కళ్లల్లో నలకలు పడకుండా చూసుకోవాలన్నారు. అందత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. కళ్ల చూపు మందగిస్తే వెంటనే కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చి డాక్టర్‌తో చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, విజయ్, కంటి వెలుగు డాక్టర్ వనమాల, డా.ఉమారాణి, జిల్లా ఆప్తాలమిక్ అధికారి ప్రతాపగారి ప్రసాద్, హెచ్‌ఇవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సరిత, ఏఎన్ఎంలు భవాని, రజిత, ఆపరేటర్ ప్రవీణ్, ఆప్తాలమిక్ రాకేష్, హెల్త్ అసిస్టెంట్లు రాహెమాన్, సాయికృష్ణ, చాణిక్య, ఆశాలు, సునిత, రాధిక సరళలు ఉన్నారు.

# చర్చా కార్యక్రమాన్ని వీక్షించిన విద్యార్థులు



చెన్నారావుపేట, జనవరి 27, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు చర్చ కార్యక్రమాన్ని వీక్షించారు. పరీక్షల్లో ఎదురయ్యే ఒత్తిడిని జయించేందుకు గాను దేశ ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ పరీక్షపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఇందులో భాగంగానే స్థానిక ఉప్పరపల్లి, పాఠశాల విద్యార్థులు మోది చర్చ కార్యక్రమాన్ని దృశ్యమాధ్యమం ద్వారా వీక్షించారు. పోటీ పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో, ఒత్తిడిని ఎలా అధిగమించాలో వంటి అనేక విషయాలను విద్యార్థులు నిశితంగా విక్షించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడం గొప్ప అనుభూతి అని వారు పేర్కొన్నారు. ఒత్తిడిని అధిగమిస్తేనే విజయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ప్రధాని మోది దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిపై కేసు నమోదు

చెన్నారావుపేట, జనవరి 27, ప్రభాతవార్త

దాడి చేసిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ లక్ష్మణమూర్తి తెలిపారు. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన రాయపురం సమ్మయ్య గత నాలుగు సంవత్సరాల క్రితం ముగ్దుంపురం గ్రామానికి చెందిన పల్లకొండ శ్రావణ్‌కు రూపాయలు 40వేల అప్పు ఇచ్చారన్నారు. ఇచ్చిన అప్పు చెల్లించక శ్రావణ్ కాలయాపన చేశాడన్నారు. ఇదే క్రమంలో ఈ నెల 22న నెక్కొండ మండలం నాగారం గ్రామంలో బందువు పోచయ్య దశ దిన కార్యక్రమానికి వెళ్లి వస్తుండగా లింగగిరి క్రాస్‌రోడ్డు వద్ద ఒకరికొకరు తారస పడ్డారన్నారు. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని సమ్మయ్య శ్రావణ్‌ను మందలించాడన్నారు. ఈ క్రమంలో ఆవేశానికి లోనైనా శ్రావణ్ అతని స్నేహితులు కలిసి దాడి చేయగా సమ్మయ్యతో పాటు ఎల్లస్వామి శ్రీనివాస్, రాజేష్‌లపై కొట్టారన్నారు. ఈ ఘటనలో బాదితులు గాయపడగా సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రావణ్‌తో పాటు అతని స్నేహితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# 29న జోనల్ స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు

చెన్నారావుపేట, జనవరి 27, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఈ నెల 29న జోనల్‌స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కబడ్డీ క్రీడల అధ్యక్షుడు కంది కృష్ణచైతన్య పేర్కొన్నారు ఇటీవలే మండల స్థాయి క్రీడాపోటీలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఇందులో భాగంగానే చెన్నారావుపేట నెక్కొండ, ఖానాపురం మండలాల పరిధిలోని క్రీడాకారులకు జోనల్‌స్థాయి కబడ్డీ పోటీలు సెలక్షన్‌లు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సహకరిస్తామన్నారు. ఎలాంటి విభేదాలు లేకుండా క్రీడాకారులంతా ఇందులో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. అలాగే కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మీస అరవింద్ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.




## వివోఏల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

-ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త

వివోఏల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతం చేస్తూ వారు తీసుకునే రుణాలు సక్రమంగా తిరిగి చెల్లించే విధంగా బాధ్యతలు వహిస్తూ ప్రభుత్వ పథకాలను మహిళలకు చేరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న వీవోఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం (టీఆర్ఎస్‌కెవి అనుబంధం) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్నకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గోనె యువరాజు, జిల్లా అధ్యక్షుడు పోలదాసరి రమేష్ మాట్లాడుతూ వివోఏల సమస్యలపైన శాసనసభలో మాట్లాడి వేతనాలు పెంచడంలో కీలకపాత్ర శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి పోషించాలని అన్నారు.రాబోయే బడ్జెట్ సమావేశాలలో కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కనీస వేతనం 15000 ఉండే విధంగా వివోఏలకు ఆరోగ్య భీమా మరియు మరణిస్తే 10 లక్షల భీమా సౌకర్యం, ఉద్యోగ భద్రత లాంటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం 2023 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణ, ఉపాధ్యక్షులు ఏకాంబరం, నాయకులు ప్రసాద్, వెంకన్న, శ్రీదేవి, సుధా బాబు, శ్రీను, రవి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం



చెన్నారావుపేట, జనవరి 27, ప్రభాతవార్త

చెన్నారావుపేట తహసీల్దార్ బన్సీలాల్‌కు శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 74వ గణతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తహసీల్దార్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఈ మేరకు స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు సన్మాన కార్యక్రమం చేపట్టారు. కార్యాలయం సిబ్బంది తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఉత్తమ సేవలకు ఈ అవార్డు రావడం ఎంతో గర్వకారణమన్నారు. కాగా సిబ్బంది సమిష్టి కృషి మూలంగానే ఈ అవకాశం వచ్చిందని తహసీల్దార్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రెవిన్యూ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ మధుసు దన్, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ స్వామి, సీనియర్ అసిస్టెంట్ సంపత్, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న, వీఆర్ఏల సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు రాజులపాటి అశోక్, బాషబోయిన ప్రభాకర్,రాజు, గొల్లపల్లి రాజశేఖర్, శివకోటి, నర్సింహస్వామి, క్రాంతి, సామ్రాట్, నర్సయ్య పాల్గొన్నారు.

# దిగుబడి తగ్గితే వ్యవసాయం ప్రశ్నార్థకమే

మంగపేట జనవరి27, ప్రభాతవార్త

రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి తీయడం ద్వారా లాభాలు సాధించ వచ్చని ఆవిధంగా చేస్తేనే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని లేకుంటే వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు వరంగల్‌కు చెందిన పోలిమెట్ల రమేష్‌బాబు. వ్యవసాయంలో రైతులు చీడ, పీడలు, తెగుళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొని అధిక దిగుబడి వచ్చే మిర్చి విత్తనాలను ఎంపిక చేసుకోవాలని ఆవిధంగా కమలాపురం గ్రామానికి చెందిన ఈడ్పుగంటి వెంకటేశ్వర్‌రావు వ్యవసాయంలో మెలకువలు నేర్చుకుని మిర్చి పంటలో అధిక దిగుబడులను సాధిస్తున్నారని వ్యవసాయాన్ని లాభాల బాటలోకి తీసుకువచ్చారని ఆయనకు ప్రభాకర్ హైబ్రీడ్ సీడ్స్‌వారు సన్మానించారు.

ఈసందర్భంగా నేడు వ్యవసాయం గతంలో మాదిరిగా చేస్తే రైతులు అప్పుల పాలవుతారని వ్యవసాయం మొదటి నుండి చివరి వరకు ఎంతో అనుభవంతో చేయాలని గత 2సంవత్సరాలుగా మిర్చి తోటల్లో పూతలో పురుగు(బ్లాక్‌త్రిప్స్)తో రైతులు సతమతమవుతున్నారని దీనిని అరికట్టడం కష్టంగా మారిందని ఈసమయంలో రైతులకు దిగుబడి తగ్గి పెట్టుబడి పెరుగుతుందని రైతు వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఈసంవత్సరం ప్రభాకర్ హైబ్రీడ్ సీడ్స్ కంపెనీ వారి విరాట్-140 విత్తనాలను వేయడం జరిగిందని ఈసంవత్సరం అధిక దిగుబడి వచ్చే విధంగా కనిపిస్తుందని, గతంలో కూడా కొందరు రైతులు ఇది సాగు చేయడం జరిగిందని అప్పుడు ఎక్కువ దిగుబడులు రావడంతో ఆవిత్తనాన్ని వేయడం జరిగిందని తెలిపారు. దీనిని కంపెనీ వారు చూసి సంతోషం వ్యక్తం చేశారు అని తెలిపారు.



# చదువుతోనే భవిష్యత్తు ముడిపడి ఉంది

-భూక్యదేవసింగ్

ఏటూరునాగారం, ప్రభాతవార్త :

ములుగు నియోజకవర్గంలో రెండు విడత కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వపాఠశాలలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్ధిని, విద్యార్థులకు ఉచిత ఆల్‌ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయం ఏటూరు నాగారం స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజాసేవకులు భూక్య దేవ్‌సింగ్ మున్సిపల్ కమీషనర్ (బీఆర్ఎస్) స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యతోనేఉజ్వల భవిష్యత్తుఉంటుందని, విద్యార్థి దశను ఎవరూ కూడా నిర్లక్ష్యం చేయకుండా



సద్వినియోగం చేసుకుంటే రానున్న రోజుల్లో మీరందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించే స్థానాల్లో ఉంటారని ఆ విధంగా మీ యొక్కకృషి ఉండాలని, ఈ ప్రపంచంలోనే చదువును మించిన ఆస్తి ఇంకొకటి ఉందని ఆ విధంగా మీ లక్ష్యం ఉండాలనితపనిసరిగా ఎన్ని ఆటంకాలు వచ్చిన మీ శ్రద్ద చదువుపై ఉంటూ భవిష్యత్తు ఈ పాఠశాలలో చదివే విద్యార్ధిని, విద్యార్థులందరికి 10/10జీపీఏ రావాలని ఆకాంక్షించారు. భూక్యదేవ్‌సింగ్ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ .. ప్రపంచంలోనే కొన్ని దేశాలు ఆర్థికంగా ముందంజలో ఉన్నాయంటే దానికి కారణం చదువేనని, చదివితేనే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవచ్చునని, భవిష్యత్తులో విద్యార్థుల చదువు కోసం నా యొక్క సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని తెలుపుతూ ఈ స్థాయి లోఉన్నామంటే కేవలం చదువువల్లనేనని, కనుక చదువును మించినాస్తి పాస్తులు లేవని, చదివితేనే ఉనన్నత స్థానంలో ఉంటూ మీ తల్లిదండ్రులకు మంచి పేరు, ప్రతిష్టలు వస్తాయని ఆ దిశగా మీ లక్ష్యం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీ, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

మంగపేట రూరల్ ప్రభాతవార్త:



శుక్రవారం రోజున మంగపేట మండలం మల్లూరులో కోమటిపెల్లి బీట్ ఆఫీసర్ సెగ్గెం రవికుమార్ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మండల అధ్యక్షుడు మైల జయరామ్‌రెడ్డి, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, లక్కీ వెంకన్న, సీనియర్ నాయకులు ఐరెడ్డి సాంబరెడ్డి, దామెర సారయ్య, మాసిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ మారబోయిన గోవర్ధన్, పొదెం నగేష్, ఎట్టి సారయ్య, గోనె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## నాయిబ్రహ్మణ సంఘం ములుగు పట్టణ కమిటీ ఎన్నిక

ములుగు టౌన్, జనవరి 27, ప్రభాతవార్త



ములుగు మండల నాయి బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు ముంహరి కుమారస్వామి ఆధ్వర్యంలో ములుగు పట్టణ కమిటీ అధ్యక్షుడిగా మండల సంపత్, ఉపాధ్యక్షుడిగా నిడిగొండ రమేష్, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల రాకేష్,,కార్యదర్శిగా వేల్పుగొండ గౌతమ్, కోశాధికారిగా ఓదెల నర్సన్న, గౌరవ అధ్యక్షుడుగా వేల్పుగొండ రఘువీర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్న మోహన్ కుమార్ మాట్లాడుతూ నాయి బ్రహ్మణు లందరూ కలిసికట్టుగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సతీష్, ప్రశాంత్, అన్వేష్, ముకేష్, రమేష్, స్వామి, వేణు, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## శివాలయం పునఃప్రారంభోత్సవంలో పాల్గొన్న మంగపేట బిఆర్ఎస్ నాయకులు

మంగపేట రూరల్ ప్రభాతవార్త:



ఉమ్మడి వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎంతో ప్రతిష్టంగా నిర్వహిస్తున్న శివాలయం పున: ప్రారంభోత్సవం సందర్భంగా పర్వతాల శివాలయాన్ని దర్శించుకున్న మంగపేట మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ కుడుముల లక్ష్మీనారాయణ. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన నూతిలకంటి ముకుందం, మండల నాయకులు కటికనేని సత్యనారాయణ, చిట్టిమల్ల సమ్మయ్య, మండడల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి మండల సోషల్ మీడియా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం

ములుగు టౌన్, జనవరి 27, ప్రభాతవార్త



ములుగులో ఏఎస్పీగా విధులు నిర్వహించి మంచిర్యాల డిసిపీగా బదిలీపై వెళుతున్న ములుగు ఏఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, డిసీపీగా ప్రమోషన్ పొందిన సందర్భంగా అభినందనలు తెలిపి శాలువా సత్కరించారు.ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ఏఎస్పీ పాత్ర మరువలేనిదని అన్నారు.ప్రజల సమస్యలు నేరుగా విని పరిష్కరించడంలో చూపించిన చొరవ అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోరిక విజయరాం నాయక్, ములుగు యువజన విభాగం నియోజకవర్గ ఇంచార్జీ కోగిల మహేష్, బైకాని సాగర్, మాదం సాగర్‌లు పాల్గొన్నారు.




## పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటింగ్ ఛార్జీలు పెంచాలి

మంగపేట రూరల్ ప్రభాతవార్త:



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశం శుక్రవారం ఆళ్ళ హేమంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరై ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ.. హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి కానీ సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఎందుకు మెస్ ఛార్జీలు పెంచడం లేదని ప్రశ్నించారు. మెస్ ఛార్జీలు పెంచి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా కానీ ఇప్పటివరకు మళ్లీ దానిపైన ఊసే లేదన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం మెనూ తగ్గిస్తూ విద్యార్థులకు చాలీచాలని ఆహారంతో కనీసం పౌష్టిక ఆహారం పెట్టలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వాలు ఉన్నాయని మండిపడ్డారు. విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయక విద్యార్థులు చలితో అనేక ఇబ్బందులు పడుతున్నారు. రెగ్యులర్‌గా రాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వి.సిద్దు, మండల సహాయ కార్యదర్శి పూస అరవింద్, కమిటీ సభ్యులు రాకేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్యాలయ ముట్టడి, ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఏటూరునాగారం ప్రభాతవార్త:

ఏటూరునాగారం మండల పరిధిలో గడచిన వారం రోజులుగా కరెంటు సకాలంలో ఇవ్వకుండా, విద్యుత్ శాఖ సమయపాలన పాటించకుండా, రైతులకు సరైన సమాచారం లేకుండా, రైతులను ఇబ్బంది పెడుతున్న విద్యుత్ శాఖపై మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సోదారి రామయ్య ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు ఏటూరునాగారం మండల కేంద్రంలో గల విద్యుత్ శాఖ కార్యాలయ ముట్టడి, ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిటమల రఘు, ఏటూరునాగారం మండలంలోని జిల్లా నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మైనారిటీ నాయకులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సహాకార సంఘ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్ళు, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి విభాగం నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు సీతక్క అభిమానులు విజయవంతం చేయగలరని కోరారు.

## జగిత్యాల ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

ఏటూరునాగారం ప్రభాతవార్త:

ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల మున్సిపల్ ఛైర్మన్ శ్రావణిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని పద్మశాలి జిల్లా నాయకులు చిప్ప అశోక్, పోగుల లక్ష్మీనారాయణ, లింగాల మురళి డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. బీసీ అయినా పద్మశాలి బిడ్డ, ఒ మహిళ రాజకీయ నాయకురాలుపై టిఆర్ఎస్ నాయకుడు అయిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కుట్రపూరితంగా అధికారం చెలాయిస్తూ సూటిపోటి మాటలు మాట్లాడుతూ, ఇబ్బందులు పెడుతున్నారు. మహిళల పట్ల గౌరవంగా ఉండాల్సిన ఎమ్మెల్యే ఇలా చేయడం సరికాదన్నారు. పద్ధతి మార్చుకుని క్షమాపణ చెప్పాలని లేనియెడల దశలవారిగా ఉద్యమాలు చేపడతామని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి లోటపేటల రాజేష్, అలువాల శ్రీనివాస్, లోటపేటల సర్వేష్, కందకట్ల వేణు, ఇర్పవడ్డ కిరణ్, చిత్తు బొత్తుల సదానందం, చెన్న బిక్షపతి, నూతి కృష్ణ, చెన్న ప్రశాంత్, వలస వెంకన్న, 50 మంది కులసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తికి మారుపేరు రాజనాల



## దామెర మేరికీ రూ. 10వేల ఆర్థిక సహాయం

**జనవరి 27, పోచమ్మమైదాన్, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం చౌరస్తాలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి నివాసంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మసాగర్ ప్రాంతానికి చెందిన దామెర మేరీ ఫిబ్రవరి 12 నుంచి 17 వరకు హర్యానాలో జరిగే జాతీయస్థాయి ఓపెన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఎంపికైన దామెర మేరీని అభినందించి రూ. 10వేల ఆర్థికసాయం అందించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాష్ట్ర స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిందని, జరగబోయే జాతీయస్థాయిలో కూడా రాణించాలని తనవంతు సాయం అందించానని, జిల్లా నుంచి హర్యానా నేషనల్ ఛాంపియన్‌షిప్ ఓపెకు ఎంపిక కావడం ఎంతో గర్వకారణం అని అన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన జెడ్పీ చైర్మన్



**ములుగు టౌన్, జనవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రుతండ గ్రామానికి చెందిన బి.హనుమకు 32,500 రూపాయల సీఎం సహాయనిధి చెక్కును శుక్రవారం ములుగు జెడ్పీ చైర్మన్ కసుమ జగదీష్, ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా పేదలకు మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయరాం నాయక్, కోగిల మహేష్, యువజన విభాగం ములుగు మండల అధ్యక్షుడు బైకాని సాగర్, యువజన విభాగం నాయకులు గోవింద్ రాజ్‌కుమార్, అంతటి రాము, బుడిగె రాజ్‌కుమార్, మాదం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్నేనికి ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి పరామర్శ



**ఐనవోలు, జనవరి 26, ప్రభాతవార్త**

పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి, వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకన్న డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావును పరామర్శించారు. ఇటీవల శ్రీమల్లికార్జునస్వామి జాతరలో ప్రమాదవశాత్తు డిసిసిబి చైర్మన్‌కి కుడి కాలికి గాయమై విశ్రాంతి తీసుకుంటున్న విషయం విధితమే. కాగా శుక్రవారం ఐనవోలులోని మార్నేని నివాసానికి వారు చేరుకొని ఆయనను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య, నందనం సొసైటీ డైరెక్టర్ వడిచర్ల శ్రీనివాస్, నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడమే లక్ష్యం : గుమ్మడి

### యువత రాజకీయాల్లో ముందుండాలి



**మంగపేట జనవరి27, ప్రభాతవార్త:**

ప్రస్తుత రాజకీయాల్లో యువత కీలకమని యువకులు రాజకీయాల్లో రాణించాలని వచ్చే ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ యువకుడు కష్టపడి పని చేయాలని భారతదేశానికి ఏపార్టీ చేయని సేవ కాంగ్రేస్ పార్టీ చేసిందని దేశం కోసం ఎన్నో ప్రాణత్యాగాలు చేసిన పార్టీ కాంగ్రేస్ పార్టీ అని ఎస్టీసెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య అన్నారు. శుక్రవార ం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రేస్ నాయకులతో సమావేశానికి సోమయ్య హాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ములుగు నియోజక వర్గం నుండి ఎమ్మెల్యే సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రేస్ శ్రేణులు కష్టపడి పని చేయాలని సోమయ్య పిలుపు నిచ్చారు. నిత్యం ప్రజలకు సేవ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తున్న సీతక్కకు ఎవరు పోటీలో ఉన్నా ఓటమి ఖాయమన్నారు. రాబోయే రోజుల్లో హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువకులు తరలిరావాలని అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాల యూత్‌ను ఏకం చేసి కలసికట్టుగా పని చేయాలన్నారు. పెళ్ళికి హాజరైన కాంగ్రేస్ పార్టీ నాయకులు. మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రేస పార్టీ సీనియర్ నాయకులు, ఐన్‌టీయూసీ అధ్యక్షులు బండారి వెంకటేశ్వర్లు కుమారుడు కౌశిక్ రిసెప్షన్ వేడుకకు హాజరైన కాంగ్రేస్ పార్టీ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, నియోజక వర్గ యూత్ కాంగ్రేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇస్సార్‌ఖాన్, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు వేమా రవి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, యూత్ కాంగ్రేస్ జిల్లా కార్యదర్శి మద్దిపాటి శేషు, బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, చౌళం వెంకటేశ్వర్లు, సుదీర్, మాటూరి బాలు, కురుస ం రమేష్, బాడిష ఆదినారాయణ, భానుచందర్ హాజరైనారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, డాక్టర్ కాళీ ప్రసాద్



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఆర్టీసీ కాలనీకి చెందిన మోత్కూరి శ్రీకళ రాజయ్య ద్వితీయ పుత్రుడు డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ దీప్తిల వివాహ మహోత్సవం ఓ ప్రైవేట్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, గార్డియన్ హాస్పటల్స్ చైర్మన్ డాక్టర్ కాళీప్రసాద్ విచ్చేసి నూతన వధూవరులకు ఫ్లవర్‌బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ మహోత్సవంలో ప్రజాప్రతినిధులు, ప్రముఖులు వ్యాపారవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నాగుర్ల పరామర్శ



**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బండి ప్రవీణ్ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. నాగుర్ల వెంట పరామర్శించిన వారిలో బీసి నాయకుడు వరికెల కిషన్‌రావు, నాగుర్ల యువసేనా నాయకులు లోకటి నగేష్, గ్రామంలోని పలువురు ఉన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వినతి

**ఏటూర్‌నాగారం, జనవరి 27, ప్రభాతవార్త:**

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏటూర్‌నాగారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా చేయడం జరిగింది. ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరైన సీఐటియూ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కల్పించాలని, గ్రాట్యూటి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ రద్దు చేసి పోషన్ ట్రాకర్ యాప్ మత్రమే ఉంచాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి ఫెండింగ్‌లో వున్న టీఏ, డీఏలు వెంటనే ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్‌లో రాత పూర్వక రిపోర్ట్స్ రాత పూర్వకరంగా రిపోర్ట్స్‌లో ఏదో ఒకటి మాత్రమే చెప్పాలని అన్నారు. మినీ సెంటర్స్‌ను జనాభా ప్రాతిపధికతతో సంబంధం లేకుండా ప్రతి మినీ కేంద్రాన్ని మెయిన్ సెంటర్‌గా చేయాలని కోరారు. ఫెండింగ్‌లో ఉన్న గ్యాస్ బిల్లులు, ఇంటి అద్దెలు, ఆరోగ్య లక్ష్మీ, బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల స్టాక్ ఒకేసారి వేయాలని, నాణ్యమైన కోడిగుడ్లు, ఇవ్వాలన్నారు. ధర్నా అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సూరమ్మ, పార్వతి, చిన్నక్క, వి.మాధవి, పి. సుగుణ, వై. విజయలక్ష్మీ, పి.లలిత, ఇ. వెంకటేశ్వరి, సమ్మక్క, బాగ్య, నిర్మల, ఆదిలక్ష్మీ, రుక్మిణి, సరిత, రజిత, రమ పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత గ్రామ కార్యదర్శికి సన్మానం

**నడికూడ, ప్రభాతవార్త:**

గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా మండలంలోని చర్లపల్లి గ్రామ కార్యదర్శి శ్వేత అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి, గ్రామ సిబ్బంది అమెను శుక్రవారం సన్మానించారు. గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గం, గ్రామ ప్రజల ఆశీర్వాదంతో మరియు గ్రామ సిబ్బంది సహకారంతో ఈ అవార్డు రావడం జరిగిందని వారికి దన్యవాదాలు తెలియజేసింది. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను అమలుచేయడం పారిశుద్య నిర్వహణలో మండలంలోనే చర్లపల్లి గ్రామం ఆదర్శమని ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శికి ఉత్తమ ఉద్యోగి అవార్డు రావడం గ్రామ సర్పంచ్‌తో పాటు



గ్రామ ప్రజలు కూడా ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## గ్రామంలో పారిశుద్యంపై పట్టింపేది





**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండల కేంద్రంలో పారిశుద్య నిర్వహణ లేక అద్వానంగా ఉందని గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నడికూడ మండల వర్కింగ్ ప్రసిడెంట్ వనపర్తి నవీన్ తెలిపారు. గ్రామంలో గత నెల రోజుల నుండి పారిశుద్య నిర్వహణ పై పాలకులు అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మురికి కాలువల్లో నెల రోజుల క్రితం తీసిన పూడిక కుప ్పలు అలాగే ఉన్నాయని మురికి కాలువల్లో చెత్తాచెదారం నిండి ఉంది. దీంతో దోమలు వృద్ధి గ్రామ ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని పాలకులు, అధికారులు పట్టించుకోవాలని ఆయన కోరారు.

# అన్ని వర్గాలకు బీఆర్ఎస్ సమన్యాయం



## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**నడికూడ,ప్రభాతవార్త:** అన్ని వర్గాల సంక్షేమానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సమన్యాయం చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన పలువురు యవ నాయకులు బీజేపి పార్టీకి రాజీనామ చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్బంగా గులాభి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అన్ని రంగాలు అభివృద్ది దిశలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ పథకాలు ఇతర రా ష్ట్రాల్లో కూడా అమలు చేయలాని అక్కడి ప్రజలు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని రంగాల్లో అభివృద్ది సాద్యమని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ది పథంలో తీసుకెళ్ళడమే కాకుండా దేశం అభివృద్దికి సీఎం కేసిఆర్ ఆలోచన చేయడం అభినందనీయమని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కేతపాక నాగరాజు, విష ్ణ, శ్రావణ్, కూతురి రాకేష్, బైరపాక రాజు, కొడెపాక రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్రక్రమంలో మండల నాయకుల, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# భారత ప్రభుత్వం కల్పించిన పోస్టల్ పథకాలు వినియోగించుకోవాలి

## -హన్మకొండ సూపరెండెంట్ బి నంద



**నడికూడ,ప్రభాతవార్త:** తపాలా శాఖలోని అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీరేట్లు భారీగా పెరిగాయని హన్మకొండ సూపరెండెంట్ బి నంద వెల్లడించారు. వడ్డీ రేట్లపై నేడు జరిగే స్పేషల్ డ్రైవ్ గూరి్చ నడికూడ పోస్టాఫీస్ బ్రాంచ్‌కు ఆయన వచ్చారు. భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పొదుపు పథకాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒక సారి పోస్టాఫీస్ పథకాల వడ్డీ రేట్లు సవరిస్తుందని ఇందులో భాగంగా జనవరి 2023 నుంచి పోస్టాఫీస్ వడ్డీరేట్లను పెంచిందని వివరాలను వెల్లడించారు. ఈ అవకాశాన్ని నడికూడ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. హన్మకొండ డివిజన్ ఐ.పి హరిక్రిష్ణ, ఎస్.పి.ఎమ్ బొమ్మ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు, గ్రామ పెద్దలు దుర్శెట్టి చందు, నారగాని రమేష్ పాల్గొన్నారు.

**ప్రస్తుత వడ్డీ రేట్ల వివరాలు**

| | |
|---|---|
| సేవింగ్స్ అకౌంట్‌పై | 4.0 శాతం |
| రికరింగ్ డిపాజిట్‌పై అకౌంట్‌పై | 5.8 శాతం |
| టైం డిపాజిట్లలో ఒక సం.. | 6.6 శాతం |
| రెండవ సం..నికి | 6.8 శాతం |
| మూడవ సం..నికి | 6.9 శాతం |
| ఐదవ సం..నికి | 7 శాతం |
| మంత్లీఇన్కమ్ పథకానికి | 7.1 శాతం |
| నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌కు | 7.0 శాతం |
| కిసాన్ వికాస్ పత్రమునకు | 7.2 శాతం |
| సీనియర్ సిటిజన్ అకౌంట్‌కు | 8.0 శాతం |
| పి.పి.ఎఫ్ అకౌంట్‌కు | 7.1 శాతం |

# ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలలో ఒకటైన పేదలకు ఆరోగ్యభరోసాగా నిలిచిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్‌లో బీజేపి యువ నాయకులు, స్నేహశీలి ఆడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్హులైన తెల్ల రేషన్ కార్డు కలిగిఉన్న వారికి శుక్రవారం కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డు పథకంపై ప్రజలకు అవగాహణ కల్పించక పోవడం విచారకరమని ముఖ్యంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులేనని దీని ద్వారా సంవత్సరానికి రూ. 5 లక్షల వరకు ఇన్సూరెన్స్‌తో పాటు పేద ప్రజలకు ఆరోగ్య భరోసా, జీవిత భీమాగా ఉంటుందని ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు ఎయిర్టెల్ వంశీ, వినయ్, శశి, నిఖిల్, స్థానిక మహిళలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వామినాధన్ కమీషన్‌ను వెంటనే అమలు చేయాలి

## ఎఐకెఎస్ జిల్ల అధ్యక్షడు ముమ్మిడి శ్రీకాంత్

**మామునూర్ ప్రభాతవార్త జనవరి 27:** కేంద్ర ప్రభుత్వానికి రైతులను రాజులను చేయాలనే చిత్త శుద్ధి ఉంటే వెంటనే స్వామినాధన్ కమీషన్ సిఫారస్‌ను అమలు చేయాలని ఎఐకెఎస్ జిల్ల అధ్యక్షడు ముమ్మిడి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మోదీప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్టొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రేతులను రాజును చేయక పోయినా పర్వాలేదని బిచ్చగాల్లను చేయకుంటే చాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను నిరోదించడంలో పూర్తిగా విఫలం అయిందని కేరళ ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా రైతు రుణవిముక్తి చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి అమలు చేయాలని అన్నారు. రైతలు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధర కల్పించాలని రైతు పండించిన దానకి అయిన ఖర్చులో యాభై శాతం అదనంగా వచ్చేలా చట్టాలే చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. రైతుల పోరాటం వలనే మూడు నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం మెనక్కి తీసుకుందని రైతులను నడ్డి విరిచే విధంగా ఉన్న విద్యుత్ చట్టానిన వెంటనే విరమించు కోవాలని లేని పక్షంలో రైతాంగం పక్షాన పోరాటవ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాద్యాక్షుడు మల్కల గూడెం సర్పంచ్ బండి పర్వతాలు, తెలంగాణ రైతు సంఘం మండల ప్రదాన కార్యదర్శి మేకిరి మోహన్ రావు, మండల అధ్యక్షుడు మడిగి నాగరాజు, జిల్లా కమిటి సభ్యులు గుండెకారి మహెందర్, కె.నారాయణ రెడ్డి, కె,కవిత, మండల నాయకులు పిడుగు కొంరయ్య, ఉప్పలయ్య, కొమురయ్య, నర్సయ్య, రాసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రైతుల ధర్నా

**ఐనవోలు, జనవరి27, ప్రభాతవార్త** కరెంట్ కోతలతో ఇబ్బందులు పడుతున్నామని ఐనవోలు, నాగపురం, లక్ష్మీపురం, ఒంటిమామిడిపల్లి గ్రామాల రైతులు శు క్రవారం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ధర్నా చేపట్టారు. గత వారం రోజుల నుండి కరెంట్ సక్రమంగా రాకపోవడంతో పంట చేన్లు ఎండిపోతున్నాయని ఆందోళనకు దిగారు. కరెంట్ ఎప్పుడు వచ్చి పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. అప్పుడే సబ్‌స్టేషన్‌కి ఏడి దానయ్య చేరుకోగా ఆయనతో రైతులు ముచ్చటించారు. పంట చేతికి అంది వచ్చే సమయం కావడంతో పాటు వేసవి దగ్గర పడడంతో పంటలకు ఎక్కువ మోతాదులో తడులు అందిచాల్సి ఉంటుందని ఇలాంటి క్రీయాశీలక సమయంలో కరెంట్ కోతలు విధించి రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఏడిని కోరారు. గతం మాదిరిగా కరెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రిడ్‌లో సాంకేతిక సమస్య ఏర్పడిందని పది రోజుల సమయం పట్టవచ్చునని ఏడి రైతులకు వివరించారు.






# జిల్లా ఉత్తమ ఎపివోగా రమేశ్‌కు అవార్డు




**కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 27:** మహాత్మ గాంధీ జాతీయ ఉపాది హామీ పథకం కింద కమలాపూర్ మండలంలో ఎపివోగా విదులు నిర్వహిస్తున్న రమేశ్‌కు 74వ గణతంత్ర దినోత్సవం సంధర్బంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్ చేతుల మీదుగా ఉత్తమ ఉధ్యోగిగా అవార్డును అందుకున్నారు. గతంలో వృత్తి రీత్య ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఆమ్రపాళి, ప్రశాంత్ జీవన్ పాటిల్ చేతుల మీదుగా రెండు అవార్డులు అందుకున్నారు. ఈ అవార్డుతో కలిపి ఇప్పటికి మూడు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులు అందుకున్నాని ఈ సంధర్బంగా మండల ఎంపిడివో పల్లవి, ఎంపివో విమలాదేవి, ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, జడ్పిటిసి లాండిగా కళ్యాణి లక్ష్మన్ రావు తదితరులు అభినందించారు

# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి భేషరతుగా క్షమాపనలు చెప్పాలి

## రాష్ట్ర ఎస్సీ లీగల్ సెల్ కన్వీనర్ డా.కనుకుంట్ల గోపికారాణి



**వరంగల్ ప్రభాతవార్త జనవరి 27:** తెలంగాణ రాష్ట్ర ప్రదమ పౌరురాలు గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్‌పై అనుచిత వాక్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి భేషరతుగా క్షమాపనలు చెప్పాలని రాష్ట్ర ఎస్సీ లీగల్ సెల్ కన్వీనర్ డా.కనుకుంట్ల గోపికారాణి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీమతి గార్లపాటి మంజుల రెడ్డిలు అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా కార్యాలయం సెంటర్లో బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి డా.సింగారపు సుజాత ఆద్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ధిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్‌పై అనుచిత వాక్యలు చేయడం ఓ మహిళా అని చూడక పోవడం అధికార పార్టీ దురంహాంకారానికి నిధర్శనం అన్నారు. రాష్ట్ర గవర్నర్‌నే అమానుషంగా మాట్లాడి కించ పరిచిన కౌషిక్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికి అనర్హుడని వెంటనే తెలంగాణ మహిళా లోకానకి క్షమాపన చెప్పి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రదమ పౌరురాలును కించ పరిచి మాట్లాడిన కౌషిక్ రెడ్డి ఇక తెలంగాణ రాష్ట్రం, నియోజక వర్గ సామాన్య మహిళలను ఎలా చూస్తాడో మహిళాలోకం ఆలోచించాలని అన్నారు. రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్‌కు క్షమాపన చెప్పని యెడల రాష్ట్ర సామాజిక మహిళా సంఘాలు, సామాజిక వేత్తలు, మేధావులు సంఘ సంస్కరణ కర్తలు ఖండించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, జిల్లా ఉపాద్యాక్షుడు రంజిత్, వరంగల్ జిల్లా అధికార ప్రతినిది గోపగాని మౌనిక గౌడ్, జిల్లా మహిళా మోర్చా ఉపాద్యాక్షురాలు పిట్ట సరస్వతి, జిల్లా కార్యదర్శి బండి సుజాత, జిల్లా కార్యదర్శి మంతెన అసర్ణ, 26వ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంతెన అనిత, ఉపాధ్యక్షురాలు శోభ, వసంత, సముద్రాల మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ లేఔట్లపై చర్యలు తీసుకోవాలి



స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి27 ప్రభాతవార్త : మండలంలోని విశ్వనాథపురం గ్రామశివారున గల సర్వేనంబర్ 9/ఇ లో గల భూమిలోని అక్రమ లే ఔట్లపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం మండల ఉపాధ్యక్షుడు అనుమాల మల్లేశం డిమాండ్‌చేశారు. సదరు భూమిలో అక్రమ నిర్మాణాలను శుక్రవారం ఆయన అడ్డుకున్నారు. ఈసందర్భంగా మల్లేశం మాట్లాడుతూ విశ్వనాథపురం గ్రామశివారున గల 9/ఇ సర్వేనంబర్ గల 2ఎకరాల 14గుంటల భూమిని పోగుల కార్తిక్ వద్దనుంచి హన్మకొండకు చెందిన రియల్టర్ గుళ్లపల్లి రజనీకాంత్ 2018, నవంబరు 5వ తేదీలో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. గ్రామాభి .వృద్ధిలో భాగంగా అందులో 1ఎకరం 6గుంటల వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ గురించి సహకరించాలని గతంలో తహసీల్దార్‌కు విన్నవించడం జరిగిందన్నారు. కానీ రియల్టర్ రజనీకాంత్ మాత్రం 2ఎకరాల 16గుంటల భూమిని గ్రామపంచాయతీ అలాగే కుడా అనుమతి లేకుండా లేఔట్లు ప్లాటింగ్‌చేసి అమ్ముకున్నాడని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి గ్రీన్ నర్సరీ కింద 8గుంటల భూమిని విడిచిపెట్టి ప్లాట్లు చేయాలి అదేమి చేయకుండా అక్రమ లేఔట్లు ప్లాటింగ్ చేసి అమ్ముకోవడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమ లే ఔట్లు చేసి భూమిని అమ్ముకున్న రియల్టర్ రజనీకాంత్‌పై చర్యలు తీసుకోవాలని, అక్రమ కట్టడాలను అడ్డుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసు నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి తాళ్లపల్లి భవాని పాల్గొన్నారు.

# డీపీవోకు వినతిపత్రం అందించిన అఖిలపక్షం నాయకులు



జఫర్‌గడ్, జనవరి27 ప్రభాతవార్త : మేజర్ గ్రామపంచాయతీ గ్రామాభివృద్ధి నిధులు పనులు చేయకుండానే స్వాహా చేసిన గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి, పంచాయతీరాజ్ ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం నాయకులు మొగిలిపాక నరసింగం, జ్యోతియాకయ్య, రాపర్తి సోమయ్య కోరారు. శుక్రవారం జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీ పనులు జరిగిన అవినీతిపై వెంటనే విచారణ చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రాన్ని అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయితీలో అభివృద్ధి పనులకు కేటాయించిన ప్రభుత్వ నిధులను సక్రమంగా వాడుకోక తప్పుడు రికార్డులు సృష్టించి లక్షలాది రూపాయలు స్వాహా చేసిన ఏఈ, ఆర్‌డబ్ల్యుఏఈపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీలో 2019నుంచి 22వరకు గ్రామాభివృద్ధికోసం మంజూరైన వివిధ రకాల నిధులను గ్రామాభివృద్ధికి సక్రమంగా ఖర్చు చేయకుండా దొంగరికార్డులు సృష్టించి బల్లెపు వెంకట నర్సింగరావు, కార్యదర్శి కుమారస్వామి, ఉపసర్పంచ్, సంబంధిత అధికారులు తప్పుడు రికార్డులు సృష్టించి స్వాహా చేసినా దానిని విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు 25లక్షల రూపాయలు తప్పుడు రికార్డులు సృష్టించి స్వాహా చేసినట్లు ఆర్టీఐ ద్వారా తీసుకున్న ఆధారాలు ఉన్నట్లు తెలియచేశారు. అవినీతికి పాల్పడిన అధికారులను, ప్రజాప్రతినిధులపై విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని, గ్రామాభివృద్ధి నిధులను రికవరీ చేయాలని కోరారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు కన్న సోమశేఖర్, తాడెం కుమార్, ఇల్లందుల మొగిలి, కుక్కల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయంలో విగ్రహాల సంప్రోక్షణా కార్యక్రమం



స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి27 ప్రభాతవార్త : మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహాల సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. 49మంది దాతల సహకారంతో సుమారు లక్షల నిధులతో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా గుడి చుట్టూ అలాగే గర్భగుడిలో టైల్స్ వేయించడం, గుడికి రంగులు వేయించడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులను దాతలు నర్సింహారెడ్డి, కృష్ణమూర్తి, ఎం.యాకన్న, మేజిషియన్ శ్రీనివాస్‌రెడ్డిలు దగ్గరుండి చూసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా గుడిలోని విగ్రహాలను తీయడం జరిగిందని తిరిగి వాటిని వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ సంప్రోక్షణ చేసి కుంభాభిషేకం నిర్వహించి విగ్రహాలను పునః ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. గుడిని సుందరీకరణ చేయడంపై సంతోషం వ్యక్తంచేసిన కంది వెంకట్‌రెడ్డి ముందుముందు గుడికి జరుగబోయే అభివృద్ధి పనుల మేరకు తన మామగారైన జుకుకుంట్ల సంజీవరెడ్డి జ్ఞాపకార్థం 2లక్షలు విరాళం ప్రకటించి శుక్రవారం లక్షరూపాయల నగదు నిర్వాహకులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కుందూరు మహేష్, బత్తుల సంపత్, ప్రకాష్‌రెడ్డి, దామెర వేణు, ఆకుల రవీందర్, ఆరూరి జయప్రకాష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సృజన్‌కుమార్‌కు ఉత్తమ అవార్డు



బచ్చన్నపేట, జనవరి27 ప్రభాతవార్త : జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాం చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ పురస్కార ప్రశంసాపత్రాన్ని బచ్చన్నపేట అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్ పొందారు. ఈసందర్భంగా ఎస్ఐ సృజన్‌కుమార్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ పేరిట ప్రజలకు అంకితభావంతో విశేష సేవలు అందిస్తున్నందుకు గాను సీపీ, డీసీపీ ఉన్నతాధికారులు తనను గుర్తించి ఈ పురస్కారం అందచేసినట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల నుంచి గణతంత్ర ఉత్సవ గుర్తింపు అవార్డు లభించిన సందర్భంగా స్థానిక ఎస్ఐ నవీనకుమార్, స్టేషన్ సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తంచేశారు. వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసే ఏ అధికారికైనా ప్రజల మన్ననలు పొందుతారని, తద్వారా జిల్లా అధికారులు గుర్తిస్తారని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు విధులు నిర్వర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలను అందిస్తానని సృజన్ వెల్లడించారు.

## బీసీ సంక్షేమ యువజన సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జిగా నీల రాకేష్



స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి27 ప్రభాతవార్త : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నీల రాకేష్ ముదిరాజ్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు పందుగ హరీష్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రాకేష్ ముదిరాజ్ మాట్లాడుతూ యువజన బీసీలను ఐక్యం చేసి తమ హక్కుల కొరకు కృషిచేస్తానన్నారు. తనమీద నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు హరీష్ ముదిరాజ్‌కు సహకరించిన ప్రతీ ఒక్కరికి రాకేష్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

జనగామ వార్త

## ఉత్తమ ఆర్డీవో, తహసీల్దార్‌లకు సన్మానం



స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి27 ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఉత్తమ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారిగా జనగామ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో కృష్ణవేణిని ఆర్డీవో కార్యాలయ సిబ్బందితోపాటు తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, కార్యాలయ సిబ్బంది కలిసి శాలువాతో సన్మానించి పూలబోకే అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా ఉత్తమ ఉద్యోగిగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్‌ను తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి పూలబోకే అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్‌కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో డీఏవో క్రాంతికుమార్, డీటీ విజయ్‌కుమార్, ఆర్ఐలు రవీందర్, అర్జున్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ దేవేందర్, టైపిస్ట సుష్మ, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## అవసరార్థులను ఆదుకోవడంలో లయన్స్‌క్లబ్ ముందంజ



జనగామ టౌన్, జనవరి27 ప్రభాతవార్త : అవసరార్థులను ఆదుకోవడంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ముందుంటుందని డా.గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, డిస్ట్రిక్ట్ గవర్నర్ లైజన్ ఆఫీసర్ లయన్ కృష్ణజీవన్ బజాజ్ అన్నారు. జనగామలోని భవితస్కూల్ డిజాబుల్ అంగవైకల్యం గల విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన కుర్చీలు, బోర్డులను పిల్లలకు ఆట వస్తువులు, తదితర వస్తువులను లయన్స్‌క్లబ్ జనగామ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో ఇరుకుల సాయికిషోర్ జన్మదినం సందర్భంగా అందచేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్షణ పూర్వ అధ్యక్షుడు లయన్ గట్టు శ్రీనివాస్, లయన్ గొడిశాల శివరామకృష్ణ,లయన్ నాగమల్ల సంతోష్, లయన్ పులిగిల్ల సంజయ్, లయన్ వరుశ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేధాశక్తిని పెంచేందుకు అంతర్‌క్రీడలు



బచ్చన్నపేట, జనవరి27 ప్రభాతవార్త : విద్యార్థులలో మేధా శక్తిని పెంచేందుకు అంతర్‌క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మోడల్ హైస్కూల్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపట్టిన పరీక్షా పే చర్చ కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బచ్చన్నపేట మండలపార్టీ అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, బీజెవైఎం జిల్లా అసెంబ్లీ కన్వీనర్ ఈర్ల నవీన్‌కుమార్, మండల అధ్యక్షుడు బంగారు మహేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో బీజెవైఎం ప్రధాన కార్యదర్శి గద్దరాజు, బీజేపీ సీనియర్ నాయకులు రవి, మోడల్‌స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించుకోవాలి

**-మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపిడిఓ ఆంజనేయులు**

**కాటారం, జనవరి 27, ప్రభాతవార్త**

18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించుకోవాలని మండల ప్రత్యేకాధికారి డి.సంజీవరావు, కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కలంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ధన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిభిరాన్ని సర్పంచ్ నరేష్‌తో కలిసి ప్రారంభించారు. ధన్వాడలో ఈనెల 3నుండి సాయంత్రం వరకు చేస్తారని, 18సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించుకోవాలని వారివెంట ఆధార్‌కార్డును తప్పనిసరి తీసుకు రావాలని చెప్పారు. గ్రామంలో ఐకేపి సిసి ఆధ్వర్యంలో ఆశా వర్కర్‌లు, విఓఏలు, విఆర్ఓలు, అంగన్‌వాడీ టీచర్లు, రేషన్ డీలర్లు ఇంటింటికి తిరిగి ఆహ్వాన పత్రికలు ఇచ్చి కంటి పరీక్ష శిభిరానికి వచ్చి కంటి పరీక్షలు చేపించుకోవాలని ప్రచారం చేయాలని తెలిపారు. ఈసందర్భంగా ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ..గ్రామాలలో ప్రజలు కంటి వ్యాధులు ప్రబలి చూపు కోల్పయి ఆర్థిక స్థోమత లేక చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లకుండా అవస్థలు పడుతున్న వారి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేపించుకొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఈకార్యక్రమంలో సర్పంచ్ నరేష్, మండల వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, పిహెచ్‌సీ సూపర్‌వైజర్, సిసి లక్ష్మణ్, విఓఏలు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, విఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

# మేదరి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత

**కాటారం, జనవరి 27, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని చల్లపల్లెకు చెందిన మేదరి కులస్థురాలు పాడి సమ్మక్క అనే వృద్ధురాలు ఇటీవల మృతి చెందగా కాటారం మండల మేదరి సంఘం ఆధ్వర్యంలో సమ్మక్క కుటుంబానికి శుక్రవారం సంఘం బాధ్యులు ఆర్థిక చేయూతనందించినట్లు తెలిపారు. రూ.6,600ల నగదును అందజేసి సమ్మక్క కుటుంబానికి మేదరి సంఘ నాయకులు బాసటగా నిలిచారు. నిరుపేదస్థురాలైన సమ్మక్క కుటుంబానికి మేదరి కులస్థులు కలయికతో చేయూత



నివ్వడం పట్ల పలువురు అభినందిస్తున్నారు. ప్రభుత్వం తరపున నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని మేదరి కుల సంఘ నాయకులు, గ్రామస్థులు కోరుతున్నారు. ఆర్థిక చేయూత నందించిన వారిలో మేదరి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గైని రమేష్, కాటారం మండల అధ్యక్షుడు పాడి రాజయ్య, ఉపాధ్యక్షుడు పాడి రమేష్, ప్రధాన కార్యదర్శి మధిర రమేష్, కోశాధికారి రేపాల రాజేశ్వర్, మేదరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల మోహన్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాల వేణు గోపాల్, ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పాడి సమ్మయ్య(పోస్ట్), యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీధర్, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాల వెంకటమ్మ, మేదరి సంఘం నాయకులు పాడి రాజేందర్, దీకొండ నరేందర్, పాడి చిన్న ఆశాలు తదితరులు ఉన్నారు.

## బిజేపిలో పలువురి చేరిక

**కాటారం, జనవరి 27, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రానికి చెందిన పలువురు బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సమక్షంలో బిజేపి పార్టీలో చేరారు. మండలకేంద్రంలోని బిజేపి కార్యాలయంలో కాటారంకు చెందిన బొంతల రవీందర్, ఇంజగిరి సదానందం, జోడు రాజు, సతీష్, ఊదరి రమేష్‌లు బిజేపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి సునీల్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి, సుపరిపాలన నచ్చి సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో కలసి పనిచేయాలన్న లక్ష్యంతో పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ఈకార్య క్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, బిజేపి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, నాయకులు కొండ మల్లయ్య, ఉడుముల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానోపాధ్యాయుడిపై ఆరోపణలు అవాస్తవం

**-ఎస్‌ఎంసి ఛైర్మన్‌గా తప్పుడు ప్రచారం మానుకోవాలి -కాంట్రాక్టు వర్క్ నుండి తొలగించి నిధులను నిలిపి వేయాలి -గతంలోనే ఛైర్మన్‌గా ఎడ్ల రవికుమార్ ఎన్నిక -అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**మల్హర్‌రావు, జనవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుపై పంతకాని చంద్రకళ సంపత్ చేసిన తప్పుడు ఆరోపణలు అవాస్తవమని, పాఠశాల ఎస్‌ఎంసీ ఛైర్మన్‌గా పంతకాని చంద్రకళ సంపత్ పదవికాలం గతంలోనే పూరత్యఇందని నూతన ఛైర్మన్‌గా గత సంవత్సరం అక్టోబర్ నెలలో నూతన ఛైర్మన్‌గా తాను ఎన్నికైనట్లు ఎడ్ల రవి కుమార్ తెలిపారు. ప్రధానోపాధ్యాయునిపై పంతకాని చంద్రకళ సంపత్ చేసిన ఆరోపణలపై శుక్రవారం కొయ్యూర్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌ఎంసి కమిటీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పంతకాని చంద్రకళ పదవి కాలం గతంలో పూరత్యఇన ఎస్‌ఎంసీ ఛైర్మన్ అని చెప్పుకుంటూ ఇలాంటి తప్పుడు ప్రకటన ఇవ్వడం బాధాకరమన్నారు. ప్రధానో పాధ్యాయుడిపై వ్యక్తిగతంగా సంపత్ ఆరోపణలు చేసినట్లుగా వారు పేర్కొన్నారు. మన ఊరు మన బడి కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తూ లోపాబూయిష్టంగా పనులు నిర్వహిస్తూ నాసిరకంగా పనులు చేస్తున్నట్లుగా ఆరోపించారు. ఈవిషయంపై పలు సందర్భాల్లో ఉపాధ్యాయులు నిలదీయగా వాగ్వాదానికి దిగినట్లుగా అలాగే పాఠశాలలో సాపాది బండ, ఫ్యాన్లు, పేయింటింగ్ బ్రష్‌లు తదితర సామాగ్రిని ఉపాధ్యాయులకు చెప్పకుండా తన ఇంటికి తీసుకెళ్లినట్లగా ఆరోపించారు. ప్రధానో పాధ్యాయుడిపై బూతు పురాణం అనే శీర్షిక వచ్చిన విషయం అవాస్తవం అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్‌ఎంసీ ఛైర్మన్ ఎడ్ల రవి కుమార్ తెలిపారు. ఎస్‌ఎంసి ఛైర్మన్‌గా చెప్పుకుంటూ తప్పుడు ఆరోపణలు చేస్తూ బెదిరింపులకు పాల్పడడం మన ఊరు మన బడి పనుల్లో నాణ్యత



ప్రమాణాలు పాటించకుండా ఇషానుసారంగా పనులు చేస్తున్న సంపత్‌ను మన ఊరు మన బడి కాంట్రాక్టు వర్క్ నుంచి తొలగించాలని, అట్టి నిధులను వెంటనే నిలిపి వేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఎస్‌ఎంసి సభ్యులు స్వామి, లక్ష్మయ్య, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**-నీ మేలు మరువలేం అంటూ నినాదాలు**

**మహాముత్తారం, జనవరి 27, ప్రభాతవార్త**



నీ మేలు మరువలేం సార్ అంటూ..ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటానికి మండలంలోని పెగడపల్లి, ప్రేమ్‌నగర్ ప్రజలు పాలాభిషేకం నిర్వహించారు. గత నాలుగు రోజుల క్రితం దేవాదుల ఇంటెక్ అధికారులతో మాట్లాడి దేవాదుల ఎత్తిపోతల పథకం పోచంపల్లి పైప్‌లైన్ డమ్మీ ద్వారా పెగడపల్లి, ప్రేమ్‌నగర్ గ్రామ పంచాయతీలలో గల పెద్ద చెరువు చిన్న చెరువులకు యాసంగి రెండో పంట సాగుకోసం శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సాగునీరు తీసుకు రావడం వలన కృతజ్ఞతలు తెలిపారు. దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ఈఈ వెంకటేశ్వర్లు, ఈడీ ప్రసాద; ఏఈ విద్యాసాగర్‌లతో శ్రీధర్‌బాబు మాట్లాడి నీరు తీసుకు రావడం వల్ల పెగడపల్లి, ప్రేమ్‌నగర్ ప్రజలు ఆనందంతో పాలాభిషేకంను నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ శారధ, మాజీ జెడ్పీటీసీ సమ్మయ్య, ప్రేమ్‌నగర్ సర్పంచ్ రమ్య వంశరాజ్, దేశ నాయక్, సీనీయర్ నాయకులు రాజు నాయక్, పెగడపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామగిరి రాజయ్య, ప్రేమ్‌నగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అమర్‌సింగ్, పెగడపల్లి యువజన నాయకులు ఏంసింగ్ నాయక్, పెగడపల్లి మహిళా అధ్యక్షురాలు రమ,ఎస్సీ సెల్ అధ్యక్షులు వావిళ్ల మధూకర్, కోడి తిరుపతి, వావిళ్ల ప్రమీల, వెంకట్, మైసయ్య, పోచన్న, చంద్రయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**-బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**మహాముత్తారం, జనవరి 27, ప్రభాతవార్త**



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని బిజేపి రాష్ట్ర నాయ కులు చంద్రుటపట్ల సునీల్ రెడ్డి అన్నారు. మండలంలోని మీనాజీ పేట గ్రామంలో చంద్రుపట్ల అనసూయమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నిలో విజయం సాధించిన మహబూబ్‌పల్లి జట్టుకు ప్రథమ ప్రైజ్ రూ.10వేలు, బొమ్మాపూర్ జట్టుకు ద్వితీయ బహుమతి రూ.5వేలను అందజేశారు. అనంతరం మండలంలోని గండాకామారం, రేగులగూడెం, స్థంభంపల్లి గ్రామాలకు చెందిన 50మంది యువకులు, రైతులు బిజేపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి సునీల్ రెడ్డి కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. అంతకముందు మండలంలోని వజినేపల్లి గ్రామంలో కావేటొ మహేష్, తొట్ల చిన్నయ్య, స్థంభంపల్లి(పిపి) గ్రామంలో జాడీ నాగమ్మ, జాడీ రాజు, గండికామారంలో గాదం రవి, నగేష్ కుఉటంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమాలల్లో బిజేపి మండల అధ్యక్షుడు పిలుమరి సంపత్, మండల ఇంచార్జ్ దుర్గం తిరుపతి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, అధికార ప్రతినిధి సందీప్ రావు, మండల ప్రధాన కార్యదర్శులు పసుల శివ, తోట దేవేందర్, బిజేవైఎం ప్రధాన కార్యదర్శులు అజ్మీర నవీన్ నాయక్, బండ శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు పసుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనుల పరిశీలన

**కాటారం, జనవరి 27, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ధన్వాడ, గంగారం పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి నిధుల ద్వారా మంజూరు చేయబడిన పనులను ఈనెల 31లోపు పూర్తి చేయాలని సర్పంచ్, యస్ఎంసీ ఛైర్మన్‌లను ఆదేశించినట్లు మండల ప్రత్యేకాధికారి డి.సంజీవరావు, ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. అదనపు కలెక్టర్ దివాకర టియస్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమీక్ష జారీ చేసిన ఆదేశాల మేరకు పనుల పురోగతిని పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, సర్పంచ్‌లు నరేష్, దేవేందర్ రెడ్డి, యస్‌యంసీ ఛైర్మన్ తదితరులు ఉన్నారు.

# పాడి కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి



భూపాలపల్లి, జనవరి 27, ప్రభాతవార్త
గవర్నర్‌ను అసభ్యపదజాలంతో అవహేళన చేసిన ఎంఎల్‌సి పాడి కౌశిక్‌రెడ్డిని సీఎం కేసిఆర్ బర్తరఫ్ చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దొంగల రాజేందర్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ మహిళా గవర్నర్ అని చూడకుండా అసభ్యపదజాలంతో అవహేళన చేసినట్లు మాట్లాడటం సిగ్గుచేటని, ఇలాంటివారు రాజకీయాలకు అనర్హులని, వెంటనే గవర్నర్‌కు క్షమాపణ చెప్పాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాచరిక పాలన సాగిస్తూ మహిళలకు భద్రత లేకుండా అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకోవటం లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో భయాందోళనకర పాలన సాగిస్తుందని అన్నారు. రానున్న రోజులలో కుటుంబ పాలన సాగిస్తున్న బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పి గద్దె దింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినుకొండ రామక్రిష్ణ, కంబాల రాజయ్య, మాచనవెల్లి రవీందర్, అజ్మీర రాజునాయక్, కంచం నర్సింహామూర్తి, మాచర్ల రాజు, జోరు కృష్ణ, గట్ల శ్రీనివాస్, పెద్దోజు రాజు, నడిగొట్టు శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

# భూవివాదం విషయంలో పరస్పర దాడి

### ఒకరికి గాయాలు



భూపాలపల్లి, జనవరి 27, ప్రభాతవార్త
భూపాలపల్లి మండలం కొంపల్లి శివారులోని సర్వే నెంబర్ 143, 144లో భూవివాదం విషయంలో జరిగిన ఘర్షణలో ఒకరు తీవ్రంగా గాయపడగా మరొకరికి స్వల్పంగా గాయపడ్డారు. ఈ సంఘటనలో జయశంకర్ భూపాలపల్లి పట్టణంకు చెందిన దుర్నపల్లి రాంగోపాల్‌రావు తీవ్రంగా గాయపడగా సలీం అనే మరో వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు. శుక్రవారం సర్వే నెంబర్ 143లో ఇల్లు నిర్మాణం జరుగుతుండగా పట్టణంకు చెందిన రాంగోపాల్‌రావు, సలీం అనే ఇద్దరు అడ్డుకునే క్రమంలో రమేష్ అనే వ్యక్తి కర్రతో దాడి చేయగా గాయపడ్డారు. కొంపల్లి శివారులోని 143 సర్వే నెంబర్‌లో తనకు 130 గజాల స్థలం ఉండగా ఇతర వ్యక్తులు అక్రమంగా ఇల్లు నిర్మాణం చేపట్టగా శుక్రవారం అడ్డుకున్న క్రమంలో రమేష్ అనే వ్యక్తి కర్రతో దాడి చేయగా గాయపడినట్లు రాంగోపాల్‌రావు తెలిపారు. గతంలో భూమి విషయంలో గొడవ జరగగా ఫిర్యాదు చేసినప్పటికి అధికారులు పట్టించుకోలేదని తనకు న్యాయం చేయాలని రాంగోపాల్‌రావు కోరారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రాంగోపాల్‌రావు తెలిపారు.

# బిజేపి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త
గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను బిజేపి మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దగ్ధం చేశారు. అత్యున్నత స్థానంలో ఉన్న గవర్నర్‌పై ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అనాలోచితంగా, అసభ్యంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కౌశిక్ రెడ్డిని వెటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోర్తల రాజేందర్, బిజేపి సీనీయర్ నాయకులు గుండ సురేష్, బిజేపి మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్, ఆవుల ఐలయ్య, గుడి విజయేందర్ రెడ్డి, మండల కార్యదర్శి నల్ల శ్రీనివాస్ రెడ్డి, బిజేవైఎం మండల అధ్యక్షులు మైదం శ్రీకాంత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు అనుప మహేష్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సాదా సదానందం, బిజేపి కిసాన్ మోర్చా మండల నాయకులు జాలిగపు ఓదేలు, శక్తి కేంద్రం ఇంచార్జ్ సంగ రఘుపతి, నాయకుఉల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.60వేల సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త
మండలకేంద్రానికి చెందిన అమ్మగాని రమేష్‌కు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ మండల నాయకులు చింతల రమేష్, పుల్లూరు సతీష్‌లు శుక్రవారం అందజేశారు. రమేష్ అనారోగ్యం భారినపడి ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి ప్రత్యేక చొరవతో సహయ నిధి నుండి రూ.60వేలు మంజూరు చేయించారు. ఈమేరకు మండల నాయకులు చెక్కును బాధితుడికి అందజేశారు. వారివెంట నాయకులు పువ్వాటి హరికృష్ణ, జన్నే యుగేంధర్, కోడెల రాజమల్లు, గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్, రంపిస రవీందర్, వీణవంక శ్రీదేవి, అంకతం నరసయ్య, కుమారస్వామి, ప్రశాంత్, తీగల బాలకృష్ణ, స్కైలాబ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్




చిట్యాల, జనవరి 27, ప్రభాతవార్త
చిట్యాల సర్కిల్ సిఐ పులి వెంకట్ గౌడ్ ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈమేరకు 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పి జే.సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. పోలీస్ శాఖలో ఉత్తమ సేవ పురస్కార అవార్డు అందుకున్న పులి వెంకట్ గౌడ్‌కు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు అభినందనలు వ్యక్తం చేశారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## గవర్నర్‌కి క్షమాపణ చెప్పాలి..

మొగుళ్లపల్లి, జనవరి 27, ప్రభాతవార్త



రాష్ట్ర గవర్నర్ తమిళసైపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెపాల్సని బిజేపి మండల అధ్యక్షుడు చేప్య శేషగిరి డిమాండ్ చేశారు. గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ శవయాత్రను నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. .తెలంగాణ ప్రథమ పౌరురాలు, బీసీ మహిళా అని చూడకుండా మాట్లాడినటువంటి భాష క్షమించరాని నేరంగా పరిగణించి వెంటనే ఎమ్మెల్సీ పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కేసిఆర్ నిరంకుశ విధానం వలన ఎమ్మెల్సీ ఇట్లాంటి అనుచిత వ్యాఖ్యలు చేశాడన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బందారి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి బందారి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు చింతకింది రాజేషం, పెండ్లి మల్లారెడ్డి, చంద సమ్మయ్య, బిజేవైఎం మండల అధ్యక్షుడు బత్తిని శ్రీధర్, వెంకట్ రెడ్డి, పొన్నాల కొమురయ్య, కక్కర్ల వీరన్న, గండు సమ్మయ్య, పొడిచెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని కుల సంఘం జాతీయ అధ్యక్షుడికి సన్మానం



భూపాలపల్లిరూరల్, జనవరి 27, ప్రభాతవార్త
నేతకాని కుల సంఘం జాతీయ అధ్యక్షుడు, ఇటీవల నూతనంగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన గోమాత శ్రీనివాస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు శుక్రవారం రాగా నేతకాని కులానికి చెందిన పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెంబడి సురేష్, గజ్జె విజేందర్, ఆకుదారి సత్యనారాయణ, రాజేష్, నరేష్, మురళి, గణేష్ పాల్గొన్నారు.

## బాలల సంక్షేమ సమితి టాస్క్‌ఫోర్స్ దాడులు

భూపాలపల్లిరూరల్, జనవరి 27, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బాలల సంక్షేమ సమితి, జిల్లా పోలీస్ శాఖల ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్లు, రెస్టారెంట్లు, హోటల్స్‌లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మైనర్ బాలలను రెస్క్యూ చేసి కాపాడటం జరిగిందని, వారిని సిడబ్ల్యూసి ముందు హాజరు పరచి తల్లిదండ్రులకు అప్పగించినట్లు మెంబర్ ఆముదాల వెంకటస్వామి తెలిపారు.

## ప్రభుత్వం చేపట్టే పదోన్నతులలో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం



*మహబూబాబాద్ రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:*
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరుగుతుందని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం అడక్కేసి పదాన్ని తొలగించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను నియామక సమయంలో ప్రతిభ ఉన్నవారిని ఓపెన్ కేటగిరీలోకి తీసుకొని పదోన్నతుల విషయంలో మాత్రం ఎస్సీకి 15 శాతం, ఎస్టీకి 7 శాతం మాత్రమే ఇస్తామని చెప్పటం దీంతో ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో నష్టపోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగోతు బాబు, మంగు నాయక్, ఇద్దయ్య, రంజిత్, రజిత, విజయలక్ష్మి, సుమలత, విజయ, ఆదివాసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బద్రి, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
ఇల్లెందు మండలం 21 పిట్ క్వార్టర్ల ప్రాంతంలో సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ శుక్రవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. 21 పిట్ క్వార్టర్లఓ రోడ్లు, కాలువలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సింగరేణి సంస్థ 21 పిట్ ప్రాంతంలో రూ.లక్షల కోట్లు సంపాదించుకొని, 21 పిట్ ప్రాంతాన్ని గాలికి వదిలేశారని వివరించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నుంచి అబ్దుల్ నబి, మొలుగు శ్రీను, సీపీఐ నుంచి ఉడత ఐలయ్య, వడ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి రాజు, కో ఆప్షన్ సభ్యుడు హరికృష్ణ, టీడీపీ నుంచి క్లింట్ రోచ్, సీపీఐఎంఎల్ నుంచి గుళ్ల సైదయ్యలు పాల్గొన్నారు.

## 13వ వార్డులో డ్రైనేజి పనుల ప్రారంభం



*ఇల్లెందు, ప్రభాతవార్త :*
మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులోని డి బ్లాక్ ఏరియాలో డ్రైనీజి పనులను మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, వార్డు పెద్దలు శ్రీరాముల రాంబాబు, ఎం.జయప్రకాష్, రాజబోయిన వెంకన్న, శంకువార్ రాజేందర్, రాజు పాసి, ఉపేందర్, పండు, చిన్నిసింగ్, రాములోనియా పాల్గొన్నారు.

## నేడు సదరం క్యాంపు స్లాట్ బుకింగ్

*మహబూబాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:*
జిల్లా వ్యాప్తంగా సదరం క్యాంపుల కోసం స్లాట్ బుకింగ్ నేడు అన్ని మీసేవా కేంద్రాలలో మధ్యాహ్నం 12:30 ని॥లకు చేసుకోవాలని సంబంధిత స్లాట్ బుకింగ్ చేసుకోని ఫిబ్రవరి మాసంలో సదరం క్యాంపులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ప్రగతిశీల మహిళా సంఘం సమావేశం వాయిదా



*మహబూబాబాద్ రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:*
ఇటీవల జిల్లా కేంద్రంలోని ఈ నెల 28, 29 తేదీలలో రాష్ట్ర స్థాయి ప్రగతిశీల మహిళా సంఘం సమావేశాలు నిర్వహించాలని అనుకున్నప్పటికీ కొన్ని కారణాల వలన వాయిదా పడిందని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకె పద్మ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వచ్చే నెల 7, 8 తేదీలలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు ప్రజాస్వామిక వాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గుజ్జు కృష్ణవేణి, భట్టు భిన్నమ్మ, ప్రమీల, మంజుల, శృతి, పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి అవగాహన



*మహబూబాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:*
అనేక సంవత్సరాలుగా మున్సిపాల్టిలో కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న వారి సమస్యలను పరిష్కరించేందుకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి తెలిపారు. శుక్రవార మున్సిపల్ కార్యాలయంలో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, రీజినల్ కార్యాలయం వరంగల్ జిల్లా వారి ఆధ్వ ర్యంలో నిధి ఆప్కే నికట్ కార్యక్రమం చేపట్టారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ శ్రీధర్, సిబ్బంది, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## భావిభారత పౌరులను తీర్చిదిద్దేది ఐసిడిఎస్



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 27, ప్రభాతవార్త:*
సమాజంలో భావిభారత పౌరులను తీర్చిదిద్దేది అంగన్వాడీ కేంద్రాలేనని అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోతు సరోజ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, శిశువుల అభ్యున్నతి కోసం ఏర్పాటైన ఐసిడిఎస్ పరిరక్షణయే ధ్యేయంగా పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ కేంద్రాల పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, చట్టబద్దత సౌకర్యాలు, కనీస వేతనం ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, మల్లయ్య, నాగన్న, సరోజ, హిమబిందు, మల్లికాంబ, రజని, మంగమ్మ, సమ్మక్క, సరిత, తదితరులు పాల్గొన్నారు

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం అవసరం



*మహబూబాబాద్ రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:*
పేద విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేస్తుంటారని ఇలాంటి సందర్భంలో పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ లచ్చిరాం అన్నారు. శుక్రవారం మండలంలోని అయోధ్య గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు హర్షిత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన హెచ్. కృష్ణ, వెంకటేష్ సహకారంతో సర్పంచ్ కోల సత్యం, జినక నాగయ్యలు సౌండ్ బాక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొల్లం ఉప్పలయ్య, ఎస్. నాగేశ్వరరావు, గ్రామ పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీ నివేదికలో అనేక తప్పులు



*మహబూబాబాద్ రూరల్, జనవరి 27, ప్రభాతవార్త:*
ప్రభుత్వం చేపడుతున్న ఉపాధ్యాయుల సీనియారిటీ బదిలీ నివేదికలో అనేక తప్పులు ఉన్నాయని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా తలపెట్టిన ఉపాధ్యాయుల బదిలీ నివేదికలో అనేక తప్పులు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బల్లాష్ట రమేష్, ఎండి. సైదులు పాషా, వై. సాయిబాబా, కె. శ్రీనివాస్, ఐలయ్య, బొల్లం శ్రీనివాస్, కొండ్లె రమేష్, రవీందర్, వెంకన్న, సునీత, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



*మరిపెడ, జనవరి 27, ప్రభాతవార్త:*
అంగన్వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా బాధ్యురాలు సంపూర్ణ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి నూతన జాతీయ విద్యావిధానాన్ని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జివోనెం.14, 19, 8లను సవరించి కళ్యాణలక్ష్మి, ఆసరా పథకాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా డిగ్రీ పూర్తిచేసి అంగన్వాడీ టీచర్లను సూపర్వైజర్లుగా నియమించాలన్నారు. ఈ ధర్నాలో మరిపెడ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గురుకులాన్ని సందర్శించిన తహసిల్దార్

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గిరిజన బాలికల గురుకులాన్ని తహసిల్దార్ అశోక్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గురుకులం నిర్వహణ, రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించారు. మెనూ చార్టు గురించి అడిగి తెలుసుకున్న తహసిల్దార్ కిచెన్‌ను పరిశీలించారు. గురుకుల ప్రాంగణంలో నెలకొని ఉన్న సమస్యల గురించి సిబ్బంది తహసిల్దార్ దృష్టికి తీసుకురాగా గ్రామ సర్పంచ్ పూనెం యాకయ్యను పిలిపించి గ్రామపంచాయతి స్థాయిలో చేయ గల పనులు చేసి పెట్టాలని కోరారు. గ్రౌండ్ లెవలింగ్‌కు అవసరమైన మొరం పోయించేందుకు చర్యలు చేపడతమన్నారు. ప్రాంగణాన్ని శుభ్రం చేసిన సందర్భంలో వచ్చిన చెత్తను కాల్చి వేయకుండా డస్ట్‌బిన్స్ ఉపయోగించి గ్రామపంచాయతి ట్రాక్టర్ వచ్చినపుడు ఆ చెత్తను అందులో వేసి డంప్‌యార్డుకు తరలించాలని ఆదేశించారు. గురుకులం బాలికలకు తాగునీరు అవసరాల కొరకు ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటు పని చేయకుండా ఉన్నట్లు తెలుసుకున్న తహసిల్దార్ వెంటనే దానికి మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. గురుకులం ఓపెన్ గ్రౌండ్‌లో ఉన్న సోలార్ లైట్ పని చేయకపోవడం వల్ల చీకటి ఉంటున్నదని చెప్పడంతో గ్రామపంచాయతి నుండి విదుృద్దీపాలు ఏర్పాటు చేయించాలని సర్పంచ్‌ను తహసిల్దార్ కోరారు. రిపబ్లిక్‌డే సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యాశాఖ పక్షాన కస్తూర్బా బాలికలు ప్రదర్శించిన దింసా నృత్యానికి ప్రథమ బహుమతి లభించిన నేపథ్యంలో ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొన్న గురుకులం బాలికలకు తహసిల్దార్ పెన్నులు బహుకరించి అభినందించారు. బాలికలతో కలిసి తహసిల్దార్ రాత్రి భోజనం చేసారు. నిర్ధేశిత మెనూ తప్పనిసరిగా పాటించాలని, పారిశుద్యం, రక్షణ చర్యల పట్ల ప్రత్యేక ధృష్టి సారించాలని ఎస్ఓను






# కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**

రెండవ విడత కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలో అయోధ్యాపురం పిహెచ్‌సి పరిధిలోని చంద్రగూడెం సబ్‌సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన శిబిరాన్ని సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఎంపిటిసి సభ్యుడు కత్తి స్వామిలు ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం తర్వాత తొలుత గూడూరు సబ్‌సెంటర్‌లో తొలి శిబిరం నిర్వహించగా ఆ తర్వాత చంద్రుగూడెంలో ఈనెల 25న బఫర్ బృందంతో కంటి పరీక్షలు నిర్వహించారు. తిరిగి శుక్రవారం ఏర్పాటు చేసిన శిబిరాన్ని సర్పంచ్, ఎంపిటిసిలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు కూడా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో 207 మందికి కంటి పరీక్షలు చేయగా 41



మందికి రీడింగ్ గ్లాసులు అందజేసినట్లు హెచ్ఇఒ లోక్యానాయక్ తెలిపారు.

# సెకండ్ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



**కేసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త**

వైద్యశాఖ సబ్‌సెంటర్లలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఎఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి సర్వీసులు రెగ్యులర్ చేయాలని సిఐటియు మండల కార్యదర్థి జల్లే జయరాజ్ డిమాండ్ చేసారు. విలేజి కేసముద్రంలో శుక్రవారం నిర్వహించిన కంటివెలుగు శిబిరంలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఎఎన్ఎంలు భోజన విరామ సమయంలో సిఐటియు ఆద్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా ఔట్‌సోర్సింగ్ విధానంలో సేవలందిస్తున్న సెకండ్ ఎఎన్ఎంలు చాలీచాలని జీతాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. వీరికి ప్రసూతి సెలవులు కూడా వర్తింపజేయడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం వీరి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎఎన్ఎంలతో పాటు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామికి కలశాభిషేకం



**కేసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త**

కేసముద్రంలోని శ్రీదర్మశాస్త అయ్యప్ప దేవాలయంలో వార్షికోత్సవాల సందర్భంగా శుక్రవారం స్వామికి కలశాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా కేరళ సాంప్రదాయ పద్దతిలో ప్రధాన తంత్రి విష్ణు నంబూద్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నుండి అష్ట ద్రవ్య గణపతి హోమం, బింబశుద్ది, అష్టోత్తర కలశపూజ, మహాగణపతి, నాగరాజు, మంజుమాంబిక, అయ్యప్ప స్వామి, కడుత్తస్వామి, కరప్పయమ్మ, కరుప్పస్వామి విగ్రహాలకు కలశాభిషేకం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో ఎంపి మాలోతు కవిత, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటతో హుసేన్‌నాయక్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన తాంత్రిక వర్యులు వారిని సన్మానించి ఆశీర్వాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, వద్దిరాజు కిషన్, దేవేందర్, అన్నదాన సేవా సొసైటీ అధ్యక్షుడు ఓలం చంద్రశేఖర్, కార్యదర్శి పోలేపల్లి యాకుబ్‌రెడ్డి, బోగోజు నాగేశ్వరచారి పాల్గొన్నారు.

# సదరం స్లాట్ బుక్ చేసుకోవాలి

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**

వచ్చే నెలలో నిర్వహించే సదరం క్యాంపులో ధృవపత్రాలు పొందేందుకు మండలానికి చెందిన దివ్యాంగులు మీ సేవల ద్వారా ఈనెల 28న స్లాట్ బుక్ చేసుకోవాలని విహెచ్‌పిఎస్ మండల కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు. వచ్చే నెల 1, 8, 15, 22 తేదీల్లో జిల్లా కేంద్రంలో సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు డిఆర్‌డిఎ అధికారులు ప్రకటించిన క్రమంలో శారీరక వైకల్యం, ధృష్టిలోపం, మానసిక అంగ వైకల్యం, బుద్ది మాంద్యం, వినికిడి లోపం ఉన్న వారు సదరం సర్టిఫికెట్ల కొరకు ఆయా తేదీల్లో హాజరయ్యేందుకు స్లాట్ బుక్ చేయించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి కోరారు.

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సాయం



**కేసముద్రం, జనవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ సాహెబ్‌హుసేన్ అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందగా మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మృతుడి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. హుసేన్ పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నజీర్‌అహ్మద్, గంధసిరి సోమన్న, మోడెం రాజు, పాలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌హెచ్‌పిఎస్ మహాసభలు జయప్రదం చేయాలి

**గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త**

జిల్లాలోని కురవి మండల కేంద్రంలో వచ్చే నెల 5న నిర్వహిస్తున్న ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా మూడవ మహాసభలకు లంబాడ గిరిజనులు పెద్దెత్తున తరలివచ్చి జయ ప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమానాయక్ కోరారు. గూడూరులో శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోడు భూములకు వెంటనే హక్కు పత్రాలు జారీ చేయాలని, కొత్తగా పంచాయతీలుగా ఏర్పడిన తండాల అభివృద్దికి ప్రభుత్వం రో.1కోటి చొప్పున విడుదల చేసి రెవెన్యూ పంచాయతిలుగా గుర్తించాలని డిమాండ్ చేసారు. గిరిజన చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని, జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీని నెలకొల్పాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో చందునాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎండి.ఆసిఫ్ ఇక్బాల్‌కు అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 27 ప్రభాతవార్త :**

రిపబ్లిక్ డే సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏవీ రంగనాథ్ చేతుల మీదుగా బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి. ఆసిఫ్ ఇక్బాల్‌ను అవార్డుతో సత్కరించారు. దానికి కేయూ ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ టి.శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, కేయూ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఆసిఫ్ ఇక్బాల్‌ను అభినందించారు.



# వ్యవసాయాన్ని పండుగ చేసిన మహానుభావుడు కేసిఆర్

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**నెక్కొండ, జనవరి 27, ప్రభాతవార్త**

వ్యవసాయాన్ని పండుగ చేసిన మహానుభావుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం గ్రామీణాభివృద్ధిలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ 9 సంవత్సరాలు పరిపాలిస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని సమంగ్రంగా అభివృద్ధి చేస్తూ, రైతుల యొక్క కష్టాల్ని తీర్చిన మహానుభావుడుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు రైతుబీమా, రైతుబంధు, సాగునీటి ప్రాజెక్టులను, కాలువల ద్వారా సాగునీటిని అందించి మూడు పంటలు పండే విధంగా వ్యవసాయాన్ని మార్చిన ఘనత ఒక్క కేసిఆర్‌కే దక్కుతుందని తెలిపారు.

### ఎమ్మెల్యే మాట్లాడుతూ...

నేడు రెడ్లవాడ, గొట్లకొండ గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామాల సమగ్ర అభివృద్ధి ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది. గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు పల్లె ప్రకృతి వనాలు, స్మశానవాటికలు, గ్రామపంచాయతీ భవనాలు, పల్లె దవాఖానాలు, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి ఎన్నో సంక్షేమ పతకాలను అమలు చేస్తూ గ్రామాలలోని ప్రజలకు ప్రభుత్వాన్ని దగ్గరగా చేరుస్తున్న గనత ఒక్క ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అందులో భాగంగా నేడు రూ.12 కోట్ల నిధులతో పూర్తిగా ధ్వంసమైన గిరిజన ప్రాంతమైన సాయిరెడ్డిపల్లి గ్రామం నుండి ఇనుగుర్తి గ్రామం వరకు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ.కోటి70లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న అంతర్గత గ్రామాలను అనుసంధానం చేసే సీసీ రోడ్ల పనులకు, గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు నూతనంగా నిర్మించిన పల్లె దావఖానను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, నెక్కొండ మండల ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ, హరికిషన్, సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ జలగం సంపత్‌రావు, మారం రాము, ఆవుల చంద్రయ్య, యువనాయకులు, ఆవుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ బర్ల వీరభద్రయ్య, మాజీ సర్పంచ్ అన్నమనేని సంతోష్, క్లస్టర్ బాధ్యులు ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రముఖులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్ నేషనల్ త్రో బాల్‌కు ఎంపికైన పెండ్యాల నితీష్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 27:**

మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంకు చెందిన త్రోబాల్ ప్లేయర్ పెండ్యాల నితీష్‌కు పాఠశాల అధ్యాపకులు గ్రామ పర్పంచ్ స్థానిక ప్రజలు ప్రజాత్రినిదులు ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ నితీష్ తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరగనున్న ఇంటర్ నేషనల్ త్రోబాల్ పోటీకి ఎంపిక అయినందుకు మండల గ్రామ ప్రజలకు ఘర్వకారణం అన్నారు. ఈ పోటీలో వారు విజయం సాధించాలని రాష్ట్రానికే పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భారతి, ఎస్ఎంసి చైర్మన్ నిమ్మల మనోహర్, పాఠశాల వ్యాయమ టీచర్ మోహన్, ఎంపిటిసి యశోధ రాజేశ్వర్‌రావు, పర్పంచ్ మాసిపెద్ది బాస్కరరావు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, శ్రీకాంత్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపై అటవీ దౌర్జన్యం...!!



(మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉండగా ఫిబ్రవరి ఒకటి నుంచి 5 వరకు నిర్వహించే మేడారం మినీ జాతర అనంతరం తాడ్వాయి గిరిజనులు సారలమ్మ పండుగను నిర్వహిస్తుంటారు. సారలమ్మ పండుగ సమీపిస్తుండడంతో గ్రామస్తులు రెండు రోజుల క్రితం గుడిని శుభ్రం చేసి గడ్డితో కప్పారు. ఈ విషయాన్ని చూసిన ఫారెస్ట్ అధికారులు గ్రామంలో ఎవరు లేని సమయంలో ఇదే అదునుగా భావించి చాలా మంది అధికారులు, సిబ్బంది గుడి సామాగ్రిని ధ్వంసం చేశారు. అంతేకాకుండా రాయితో నిర్మించిన పునాదిని మిషన్లతో కూలగొట్టారు. ఈ సంఘటన చూసిన ప్రయాణికులు గ్రామస్తులకు సమాచారం అందించారు. దీంతో గ్రామస్తులు యువకులు గుడి వద్దకు వెళ్లి చూడగా ధ్వంసం అయి ఉంది. ఏమాత్రం పనికిరాకుండా పోయింది.

### -ఆదివాసీ హక్కులను కాలరాస్తున్న అటవీశాఖ

తాడ్వాయిలోని సారలమ్మ గుడిని ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేయడంపై గిరిజన సంఘాలు కన్నెర్ర చేసాయి. ఇదేమి దౌర్జన్యం అని నిజాం పాలకులు పాల్పడినట్లు ఉందని ధ్వజమెత్తారు. అడవిలో పుట్టి అడవిపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలకే జీవించే హక్కు లేదు అనడం సిగ్గు చేటుగా ఉంది అన్నారు. మా గాలి పిలుస్తూ, మా నీళ్ల త్రాగుతూ ఆదివాసీలపై దౌర్జన్యం చేయడం పూజించే గుడిలను ధ్వంసం చేయడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. మా కుల దేవతల గుడిలపై దాడులు చేస్తే సహించేదే లేదు అన్నారు. బేషరుత్తుగా క్షమాపణ చెప్పాలని, కూలగొట్టిన గుడిని తిరిగి కట్టించాలని అన్నారు. లేకపోతే ఆదివాసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# ప్రణాళికతోనే అభివృద్ధి వేగవంతం




## జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ప్రణాళికతోనే అభివృద్ధి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్ని విభాగాలను గ్రామ స్థాయిలో వంద శాతం పురోగతి సాధించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అందులో పేదరికం లేని మెరుగైన జీవనోపాధి, పరిసరాల పరిశుభ్రత, పచ్చదనం, స్వయం అభివృద్ధి ప్రణాళికలు, సామాజిక న్యాయం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమగ్రాభివృద్ధి కోసం విద్య, వైద్యంతో పాటు ఆయుర్వేదం, త్రాగునీరు, నిత్యావసర వస్తువుల పంపిణీ, విద్యుత్, వ్యవసాయం, పరిశ్రమ, పశుసంవర్ధక ఉద్యానవనం, ఇలా అనేక లక్ష్యాలను సాధించేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జెడ్పీ సీఈవో రమాదేవి, ఇంచార్జి జిల్లా పంచాయితీ అధికారి కేలోతు ధన్‌సింగ్, డిఆర్డీఏ పిడి సన్యాసయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మిర్చి రైతులకు అన్యాయం జరగొద్దు

జిల్లాలో మిర్చి పంట సాగుచేసిన రైతులకు అన్యాయం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కురవి మండలంలో ఉన్న ఫ్లాంటు లిపిడ్ ప్రైవేట్ కంపెనీతో ఎండు మిర్చి (తేజ) రకం కొనుగోలు చేయుటకు ఒప్పందం జరిగిందని ఇందులో ఫ్లాంట్ లిపిడ్ కంపెనీ విఎల్‌పిసికి సంబంధించిన ఇంచార్జ వ్యక్తులు కలిసి ఎండిన మిర్చి గ్రేడింగ్ తర్వాత రైతు కల్లం దగ్గరకు వెళ్లి క్వాలిటీ ఆధారంగా గడిచిన ఐదు రోజుల రేటు సరాసరి చూసుకొని ఆ రైతుకు తెలియచేయాలన్నారు. రైతు ఒప్పుకున్న ఎడల వారికి కొనుగోలు పత్రము ఇస్తారని ఇచ్చిన తదుపరి 48 గంటలలో ఆ రైతు క్వాలిటీ మిర్చిని విఎల్‌పిసికిలో బ్యాగులలో తొక్కి తీసుకురావాలని తెలియచేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఉద్యానవనాధికారి సూర్యనారాయణ, వ్యవసాయాధికారి ఛత్రునాయక్, రవాణాశాఖాధికారి రమేష్ రాథోడ్, డిపిఎం, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్‌లో ముసలం

(మొదటి పేజీ తరువాయి..)

పట్టణంలో పారిశుద్ధ్య సమస్యపై ఫిర్యాదులు వస్తున్నాయి. అనేక చోట్ల వీధిదీపాలు లేవంటూ ప్రజలు గోడు వెల్లబోసుకుంటున్నారు. మరోవైపు కనీసం రోడ్ల ప్యాచ్ వర్క్స్ కూడా చేయడం లేదని వాపోతున్నారు. తాగునీటి గోస తీర్చడం లేదంటూ నెత్తి నోరూ కొట్టుకుంటున్నారు. ఈ సమస్యల నడుమ ప్రస్తుతం అధికార పార్టీలో కౌన్సిలర్లు రెండుగా విడిపోయి క్యాంపు రాజకీయాలకు తెర లేపడంపై పట్టణ ప్రజలు అసహ్యించుకునే స్థితి నెలకొంది.

### అసలేం జరుగుతోంది...:

మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, ఫ్లోర్ లీడర్ మారబోయిన పాండు తీరుపై మొదటి నుంచీ పాలకవర్గంలో వ్యతిరేకత కనిపిస్తోంది. వీరంతా ఒంటెత్తు పోకడతో వ్యవహరిస్తున్నారనే విమర్శలు సొంత పార్టీ కౌన్సిలర్ల నుంచే వినిపించాయి. చైర్‌పర్సన్‌కు నచ్చిన కౌన్సిలర్ల వార్డులకే నిధులు ఎక్కువగా ఇస్తూ పక్షపాతంగా వ్యవహరించారనే ఆరోపణలూ లేకపోలేదు. 2020లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో 30 వార్డులకు గానూ 13 వార్డులను బీఆర్ఎస్ గెలుచుకుంది. రెబల్‌గా గెలిచిన ముగ్గురు బీఆర్ఎస్‌లో కలవడంతో విజేతల సంఖ్య 16కు చేరింది. దీంతో అధికార పార్టీకి చెందిన పోకల జమున, బండ పద్మ, పగిడిపాటి సుధ చైర్‌పర్సన్ పీఠం కోసం పోటీ పడ్డారు. బీఆర్ఎస్‌లో మొదటి నుంచి పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో పనిచేసి బండ యాదగిరిరెడ్డి భార్య పద్మకు ఎలాగైనా చైర్‌పర్సన్ కుర్చీ దక్కుతుందని అందరూ భావించారు. అంతకు ముందే పీఠాన్ని ఆశించగా అప్పట్లో టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన గాడిపెల్లి ప్రేమలతారెడ్డికి పదవి ఇచ్చారు. దీంతో బండ పద్మ యాదగిరిరెడ్డి ఏకంగా మునిసిపల్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. అయితే.. రెండోసారి కూడా బండ పద్మకు భంగపాటు తప్పలేదు. తనకు చైర్‌పర్సన్ సీటు కన్ఫర్మ్ అనుకున్న తరుణంలో అనూహ్యంగా టీడీపీ వలస పక్షి పోకల జమున లింగయ్యకు పదవి ఇచ్చారు. ఆ తరువాత పాలకవర్గంలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, ఫ్లోర్ లీడర్ తీరుతో మిగతా సభ్యులు గుర్రుగా ఉంటున్నారు. వీరిపై అసహనంతో ఉన్న సభ్యులందరినీ బండ పద్మయాదగిరిరెడ్డి ఏకం చేశారు. ఎలాగైనా ఇప్పుడున్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, ఫ్లోర్ లీడర్‌ను పదవి నుంచి తప్పించాలని ఆమె పట్టుదలతో ఉన్నారు.

### వైస్ చైర్మన్, ఫ్లోర్ లీడర్‌ను తొలగించేందుకు ఓకే..:

క్యాంపునకు వెళ్లిన కౌన్సిలర్లతో సంప్రదింపులు జరిపేందుకు బీఆర్ఎస్ హైకమాండ్ కౌన్సిలర్ సురేశ్‌రెడ్డిని రంగంలోకి దింపింది. ఆయనను భువనగిరిలోని క్యాంపునకు పంపించి చర్చలు జరిపినట్లు తెలిసింది. అయినప్పటికీ అక్కడున్న కౌన్సిలర్లు ముగ్గురిని పదవుల నుంచి తొలగించాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో చైర్‌పర్సన్‌ను మినహాయించి మిగతా ఇద్దరిని పదవుల నుంచి తొలగించేందుకు హైకమాండ్ సిద్ధంగా ఉన్నట్లు సురేశ్‌రెడ్డి వారికి స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ ఒప్పందానికి కూడా క్యాంపులో ఉన్న నేతలు నిరాకరించారు. పోకల జమున కాకుండా బీఆర్ఎస్‌కు చెందిన ఏ కౌన్సిలర్‌కు పదవి ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని కౌన్సిలర్లు సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.

### పాలకవర్గం నిర్లక్ష్యంతో నిలిచిన నిధులు..:

ఇప్పటికే జనగామ మునిపిపాలిటీని నిధుల కొరత వేధిస్తోంది. ఈ తరుణంలో అందుబాటులో ఉన్న నిధులను కూడా పాలకవర్గం ఉపయోగించడం లేదు. సమస్యలో పేరుకు పోయిన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తన కోటా నుంచి రూ.80 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులపై కనీసం కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావన కూడా రాలేదు. ఇంత పెద్ద ఎత్తున నిధులు రాగా.. వాటిపై పాలకవర్గానికి అవగాహన లేకపోవడంతో ఆ నిధులు సీపీవో వద్దే నిలిచిపోయాయి. నిధులను వినియోగించుకుని వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న పనులు చేపట్టకపోవడం, అనేక సమస్యలు అలాగే పేరుకుపోవడం, ఈ సమయంలో క్యాంపు రాజకీయాలు చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.